


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 8 | అక్టోబర్ | 2025 | పేజీలు : 21


## కొత్తకొండకు కొత్త శోభ





2 లో

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా

## సమ్మక్క, సారక్క కేంద్ర విశ్వవిద్యాలయం లోగో విడుదల

సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రతిరూపాలతో లోగో



2 లో




## 42% రిజర్వేషన్ ఉత్కంఠ...

- నేడు హైకోర్టు తీరుపైనే అందరి చూపు
- రిజర్వేషన్ల పైనే చర్చ
- షెడ్యూల్ విడుదలైనా తొలగని సందిగ్ధం
- ముందస్తు ఖర్చుకు వెనకడుగు వేస్తున్న వైనం
- బీసీ కోటా అమలు పై ఆశావహుల్లో టెన్షన్
- కోర్టు తీర్పు తరువాతే జడ్పిటీసీ, ఎంపిటిసి అభ్యర్థుల ప్రకటన

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 7, మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ పై నేడు(బుధవారం) విచారణ జరుపనుంది. ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంచింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యేలోపే పలువురు కోర్టును ఆశ్రయించారు. అయితే షెడ్యూల్ ప్రకటించినా తాము పిటిషన్ పై విచారణ చేపడతామని కోర్టు ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే పెంచిన రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికల నిర్వహణ కు గ్రీన్ సిగ్నల్ వస్తుందా ? లేక అభ్యంతరం వస్తుందా అనేది ఆసక్తికరంగా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల మిగతా 2లో..

## స్థానిక సమరంలో తగ్గేదేలే..!



- ఎంపీటీసీ, జడ్పీటీసీ టికెట్లపై ఆశావహుల కన్ను
- ఒక్కో స్థానానికి 4 నుంచి 8 మంది అభ్యర్థుల చూపు
- అధికార పార్టీలో పెరుగుతున్న ఆశావాహులు
- ప్రతిపక్షాల్లోనూ వేడి పుట్టిస్తున్న ఎన్నికలు
- బరిలో నిలవాలన్న ఉత్సాహం
- రిజర్వేషన్ల ప్రకటనతో తారుమారు అవుతున్న లెక్కలు
- కీలకంగా మారనున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ
- చాయ్ దుకాణాల నుండి చౌరస్తాల వరకు ఎన్నికల చర్చలే

2 లో

## మావోయిస్టు నేత లొంగుబాటు

వివరాలు వెల్లడించిన సిపి సన్ ప్రీత్ సింగ్




7 లో

## మనస్థాపంతో ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ ప్రియుడు మృతి,చికిత్స పొందుతున్న ప్రియురాలు



8 లో

సూర్య ఎఫెక్ట్

## కదిలిన యంత్రాంగం

కలెక్టర్ ఆదేశాల మేరకు సమ్మక్క జాతర గుట్టను సందర్శించిన మైనింగ్ ఏడి రవిశంకర్

అక్రమార్కులపై చర్యలు తీసుకుంటా




6 లో

# ఉత్కంఠ....

మొదటి పేజీ తరువాయి..

షెడ్యూల్ విడుదల చేసినా ఆశావహుల్లో ఉత్కంఠ తొలగడం లేదు. రిజర్వేషన్లు ప్రకటించినా అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. కలిసొచ్చిన వారు ప్రచారం చేసుకోవాలో వద్దో తెలియక డైలామాలో పడిపోయారు. రిజర్వేషన్ కలిసి రాని వారు కోర్టు తీర్పు అనుకూలంగా వస్తుందనే ధీమాలో ఉన్నారు.

## హైకోర్టు తీర్పు పైనే అందరి దృష్టి

సోమవారం బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా నమోదైన పిటిషన్ ను సుప్రీం కోర్టు కొట్టి వేసినా ఈనెల 8 (నేడు) హైకోర్టు తీర్పు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర సర్వోన్నత కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఖరారైన స్థానాల్లో పోటీకి ఉవ్విళ్లూరుతున్న వారికి రిజర్వే షన్లు చెల్లుబాటవుతాయా? హైకోర్టు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని రద్దు చేస్తుందా అనే విషయం పైనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాలు, ఆశావహులు చర్చించుకోవడం కనిపిస్తుంది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో బిసి వర్గాలకు రిజర్వేషన్ స్థానాలు పెరిగాయి. అయితే రిజర్వేషన్ల కోటా అంశం పై ఈనెల 8 న (నేడు) హైకోర్టు తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్ల అమలు పై ఉత్కంఠ నెలకొంది. ఒక వేళ బీసీ రిజర్వేషన్ల పెంపు గతంలో సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధమని హైకోర్టు అభిప్రాయపడితే మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఖరారు చేసేందుకు కొత్తగా జీవో ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం విడుదల చేసిన షెడ్యూల్ ను రద్దు చేసి కొత్తది ప్రకటించక తప్పదని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. అప్పుడు గతంలో జరిగిన స్థానిక ఎన్నికల రిజర్వేష్ల ఆధారంగా సీట్లు కేటాయించాలి. అప్పుడు ఎస్సీ, ఎస్టీల స్థానాలు మారక పోయినా బీసీల స్థానాలు తగ్గి జనరల్ స్థానాలు పెరగనున్నాయి. దీంతో జనరల్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు తమకు ఇంకా అవకాశం ఉందనే భావనలో ఉన్నారు. అయితే ఎన్నికల నిర్వహణ కు నోటిఫికేషన్ వెలువడి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్లు అమలు అవుతాయా , లేదా అన్న సందిగ్ధం కొనసా గుతుంది.

## 8 తరువాతే అభ్యర్థుల ప్రకటన....

ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం మొదటి విడత ఎంపిటిసి, జెడ్పిటీసీ ఎన్నికలకు ఈ నెల 9 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈనెల 11 వరకు నామినేషన్లు సమర్పణ కు తుది గడువుఉంది. అయితే ఇప్పటి వరకు ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించలేదు. ఇప్పటికే ఆయా స్థానాల్లో పోటీ లో ఉన్న ఆశావహుల జాబితా అధిష్టానం వద్ద కు చేరింది. అయితే రిజర్వేష్ల అంశం హైకోర్టులో పెండింగ్ ఉండటం ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ ప్రధాన పార్టీలో నెలకొంది. కోర్టు తీర్పు ను అనుసరించి రిజర్వేషన్లు కొనసాగుతాయా...లేక మారుతాయా అనే అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 8 తరువాతే ప్రధాన పార్టీలు తమ అభ్యర్థిత్వాల పై నిర్ణయం తీసుకొనున్నాయి.

## కొత్తకొండకు కొత్త శోభ

భీమదేవరపల్లి, అక్టోబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి కొత్త ఆధ్యాత్మిక శోభ సంతరించనుంది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నిధులతో ఆలయం కమాన్ ఎదురుగా రూ.25 లక్షల వ్యయంతో త్రిశూల చౌరస్తా నిర్మాణానికి గత నెల భూమి పూజ చేశారు. 22 అడుగుల ఎత్తులో నిర్మించనున్న త్రిశూలం, ఢమరుకం, నంది విగ్రహాలు, ఓంకారంతో కూడిన అందమైన ఫౌంటెన్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు మంగళవారం నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణంతో వీరభద్రుడి ఆలయం మరింత ఆధ్యాత్మిక కాంతితో వెలిగిపోనుంది.



# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా సమ్మక్క, సారక్క కేంద్ర విశ్వవిద్యాలయం లోగో విడుదల

## సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రతిరూపాలతో లోగో

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 7 (మేజర్ న్యూస్): సమ్మక్క, సారక్క కేంద్ర విశ్వవిద్యాలయం లోగో మంగళవారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా విడుదలైంది. ఇద్దరు వీర వనితలు, ఆదివాసుల ఆరాధ్య దేవతల ఆశయాలకు అనుగుణంగా వారి పేరును ఈ యూనివర్సిటీకి పెట్టారు. ఆ పేరుకు సార్థకత తీసుకొచ్చేలా, వారి ఆశయాలకు అనుగుణంగా ఈ యూనివర్సిటీ పనిచేయాలనే ఉద్దేశంతో ఈ లోగోను రూపొందించాం. లోగో బ్యాక్గ్రౌండ్ కోసం స్త్రీలు పవిత్రంగా భావించే పసుపు రంగును ఎంచుకున్నారు. లోగో కింది భాగంలో సమ్మక్క, సారలమ్మ ప్రతిరూపాలైన గద్దెలను పొందుపర చడం చాలా బాగుంది. ఈ యూనివర్సిటీలోని విద్యార్థులు, సిబ్బందిని వారిద్దరూ కంటికి రెప్పలా కాపాడుతామంటూ భరోసా ఇస్తున్నట్టుగా ఉన్నారు. లోగో మధ్యలో ఉన్న ఎర్రటి సూర్యుడి ప్రతిబింబం.. సమ్మక్క నుదిటిపై ఉన్న కుంకుమ బొట్టులా ఉండి.. ఆమె ఆశీస్సులు అందిస్తున్నట్టు, ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తున్నట్టు కనిపిస్తోంది. ఆదివాసుల జీవన విధానంలో, వస్త్రాధరణలో భాగమై, సౌందర్యానికి ప్రతీక అయిన నెమలి పింఛాన్ని లోగో కోసం ఎంచుకున్నాం. ఇవన్నీ కలగలిపి.. ఈ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు శక్తిని ప్రసాదిస్తున్నట్టుగా కనిపస్తున్నాయి. ఇరువైపులా కొమ్ములతో తయారుచేసినట్టు ఉన్న కిరీటం.. గిరిజనుల సాంస్కృతిక వైభవాన్ని, ధీరత్వాన్ని ప్రతిఫలించేలా ఉన్నాయి. ఈ లోగో చాలా ప్రత్యేకంగా చూడగానే ఆకట్టుకునేలా ఉంది. సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించడంతో పాటు, గిరిజన వారసత్వాన్ని తరతరాలకు అందించే మార్గదర్శిగా నిలుస్తుంది. లోగోపై ఉన్న పదాలు, శ్లోకం (మోటో) వాటి అర్థాలు చాలా బాగా నచ్చాయి. తెలంగాణలోని ప్రధాన ట్రైబల్ కమ్యూనిటీలైన కోయ, బంజారా, గోండుల భాషల నుంచి మూడు పదాలను తీసుకున్నాం. కోయ పదమైన దమ్.. దీని అర్థం విద్య బంజారా పదమైన జనన్.. దీని అర్థం వివేకం గోండు పదమైన సుదరన్.. దీని అర్థం అభివృద్ధి రెండో భాగం సంస్కృతంలోని శ్లోకం.. జ్ఞానం పరమమ్ ధ్యేయం అంటే జ్ఞానం సంపాదించడమే జీవిత అసలైన లక్ష్యం. విద్య ద్వారా జ్ఞానం, వివేకం సంపాదించుకుని, తద్వారా సమగ్రంగా అభివృద్ధి చెందాలన్నదే వీటి వెనుక ఉన్న అసలు ఉద్దేశం.ధర్మేంద్ర ప్రధాన్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వైఎల్ శ్రీనివాస్, ఓఎస్డీ వంశీ తదితరులు పాల్గొన్నారు.






# స్థానిక సమరంలో తగ్గేదేలే..!

ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 7 (మేజర్ న్యూస్)గత కొంతకాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కిపోయింది. అన్ని పార్టీలలోనూ టికెట్ కోసం ఆశావాహుల హడావుడి మొదలైంది. అధికార పార్టీ నుంచి మాత్రమే కాకుండా ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా పెద్ద ఎత్తున బరిలో నిలిచేందుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కంటే స్థానిక ఎన్నికలతో గ్రామాలు హాట్ హాట్ గా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ చర్చలు ప్రధానాంశమయ్యాయి. చాయ్ దుకాణాల దగ్గర నుంచి చౌరస్తాల వరకు ఎవరు గెలుస్తారు, ఎవరు టికెట్ పొందుతారు అనే చర్చలతో వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ప్రతీ అభ్యర్థి తమ ఆధిపత్యం చాటుకునేందుకు గుప్తంగా సన్నాహాలు మొదలుపెట్టారు. కొందరు ఓటర్లను వ్యక్తిగతంగా కలుస్తుండగా, మరికొందరు స్థానిక నాయకులను మచ్చిక చేసుకోవడానికి సత్సంబంధాలు పెంచుకుంటున్నారు.- ఒక్కో స్థానానికి నాలుగు నుంచి 8మంది అభ్యర్థుల పోటీ..వార్డు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థాయిలలో ఒక్కో స్థానానికి నలుగురి నుంచి ఎనిమిది మంది వరకు అభ్యర్థులు రంగంలోకి దిగుతుండటంతో స్థానికంగా రాజకీయ సమరం మరింత రసంతరంగా మారింది. తమకే గెలుపు ఖాయం అంటూ ప్రతి అభ్యర్థి ఓటర్లను సంప్రదిస్తూ ప్రచార యాత్రలు ప్రారంభించారు. కొందరు తమ అనుచరులను సమీకరించుకుని రాత్రివేళల్లో వ్యూహరచనలో నిమగ్నమవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కూడా పార్టీ నేతలు, కార్యకర్తలు అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు. ప్రతీ పార్టీ తమ బలాబలాలను అంచనా వేసుకుంటూ, ఎవరిని బరిలో దింపితే గెలుపు ఖాయం అవుతుందో అనే లెక్కలు వేసుకుంటున్నారు. స్థానికంగా గెలుపు సామర్థ్యం ఉన్న నాయకులకు ప్రాధాన్యం ఇస్తామని పార్టీ హైకమాండ్లు స్పష్టంగా సూచించడంతో అభ్యర్థులు తాము బలమైన వారమనే నమ్మకాన్ని చూపించేందుకు కసరత్తు చేస్తున్నారు.- సుప్రీం తిరస్కరణతో.. హైకోర్టు ఆదేశాల కోసం ఎదురుచూపుతాజాగా ప్రకటించిన రిజర్వేషన్ల జాబితాతో అనేకమంది ఆశావాహుల జాతకాలు తారుమారయ్యాయి. ఇప్పటి వరకు తామే బరిలో ఉంటామని భావించిన పలువురు రిజర్వేషన్ల మార్పుతో వెనక్కు తగ్గే పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, కొన్ని స్థానాలు మహిళలకు రిజర్వ్ కావడంతో, కొత్త ముఖాలకు అవకాశాలు దొరకనున్నాయి. పలువురు మహిళా నాయకులు కూడా సైలెంట్గా బరిలోకి దిగేందుకు ఏర్పాట్లు మొదలుపెట్టారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించగా సోమవారం వెలువడిన తీర్పుతో స్థానిక సమరం పంచాయతీ హైకోర్టుకు చేరింది. దీంతో హైకోర్టులో కేసు విచారణ ఇప్పట్లో తేలేలా కనిపించకపోవడంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగే ఆస్కారం ఉంది. కొంతమంది పార్టీ నేతలు అభ్యర్థుల తుది జాబితాను బహిర్గతం చేయకుండా వేచి చూస్తున్నారు. గ్రామాల్లో ప్రాధాన్యత గల నాయకుల మధ్య అంతర్గత పోటీ కూడా వేడెక్కుతోంది. కొన్ని చోట్ల అభ్యర్థుల మధ్య అసహనం పెరగడంతో పార్టీ నేతలు సమన్వయానికి ప్రయత్నిస్తున్నారు.- పొలిటికల్ వింగ్ లో ములుగు జిల్లా కీ రోల్..!పొలిటికల్గా సజీవంగా ఉన్న ములుగు జిల్లా ఈసారి ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గిరిజన, లంబాడీ, బీసీ, మైనారిటీ ప్రాంతాల్లో గెలుపు సమీకరణా లు సంక్లిష్టంగా ఉండటంతో అన్ని పార్టీలు సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని వ్యూహాలు రూపొందిస్తున్నాయి. మంత్రుల స్థాయి నుంచి ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు జడ్పీ పీఠంపై పట్టు సాధించేందుకు వ్యూహరచనలు చేస్తుండటంతో పొలిటికల్ వింగ్ లో ములుగు జిల్లా కీరోల్ గా మారనుందని ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా ఈసారి స్థానిక ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరుగనున్నాయి. రాజకీయ భవిష్యత్తులను నిర్ణయించే ఎన్నికలు కావడంతో ఎవరి ఎత్తులు వారే రచించుకుంటున్నారు. పంచాయతీ నుంచి జడ్పీటీసీ వరకు తగ్గేదేలే..! అనే నినాదంతో రంగంలోకి దూసుకొస్తున్న ఆశావాహులు, ప్రచారానికి ఇప్పటికే శ్రీకారం చుట్టేశారు. అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు గెలుపు గుర్రాల కోసం ఎంక్వైరీలు మొదలుపెట్టారు. తామంటే తామంటూ సామర్థ్య నిరూపణకు నాయకుల చుట్టూ పొర్లుదండాలు పెడుతున్నారు. అయితే హై కోర్టు తీర్పుతో బీసీ రిజర్వేషన్ల అంశం పెండింగ్ పడితే ఏం చేద్దామనే సందిగ్ధం కూడా కొనసాగుతోంది. కోర్టు తీర్పు ఎలా ఉన్నా అందివస్తున్న రిజర్వేషన్ అవకాశం వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, పార్టీల నేతలు, కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు. కాగా, ములుగు రాజకీయ రంగంలో తగ్గేదేలే అన్న నినాదం ఇప్పుడు వాస్తవ రూపం దాల్చింది. ఈసారి ఎన్నికలు ఎవరి కీర్తిపతాక ఎగురేస్తాయో, ఎవరి కలల్ని మట్టిలో కలుపుతాయో చూడాలి..!

# కలెక్టరేట్ లో కొమరం భీం వర్ధంతి వేడుకలు



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 7 (మేజర్ న్యూస్): కొమరం భీం వర్ధంతి వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కొముర0 భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, డిప్యూటీ కలెక్టర్ కుశీల్ వంశీ (ట్రైనీ), డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# 29 వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం

**దృశ్య మాధ్యమం ద్వారా సమావేశ నిర్వహణ**

**బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన మేయర్, కమిషనర్**

వరంగల్ టౌన్, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్)చైర్మన్ డా.టి.కె శ్రీదేవి అధ్యక్షతన 29 వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం మంగళ వారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా నిర్వహించారు. కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ ల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడబ్ల్యుఎస్సిసిఎల్ చైర్మన్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులకు సంబంధించి బోర్డులో అప్రూవల్ తీసుకున్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు అనుమతులు పొందడం జరిగిందని తెలిపారు. పూర్తయిన ప్రాజెక్ట్ లు బిల్లుల మంజూరు కోసం అక్టోబర్ వరకు గడువు పొడిగించడం జరిగిందని, కొనసాగుతున్న ప్రాజెక్ట్ పనులను డిసెంబర్ లోగా పూర్తి చేయాలని ఈ సందర్భం గా చైర్మెన్ సూచించారు. కార్యక్రమం లో వర్చువల్ గా స్మార్ట్ సిటీ బోర్డు సభ్యులు ఈ ఎన్ సి భాస్కర్ రెడ్డి ,టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి , హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, సి డి ఏం. ఏ డైరెక్టర్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.






### సమాచార హక్కు చట్టం పైన పూర్తి

# అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి**



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 7 (మేజర్ న్యూస్) : సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా అధికారులకు నిర్వహిం చిన శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12వ తేదీ వరకు అధికారులు సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పి.ఐ.ఓ.లు, ఎ.పి.ఐ.ఓ.లు, ట్రైనర్ హమీద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధులను బహిష్కరించిన న్యాయవాదులు




స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 07,మేజర్ న్యూస్(సూర్య): సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పైన సోమవారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ స్టేషన్ ఘనపూర్ కోర్టు న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్ మాట్లాడుతూ, సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా తాము భావిస్తున్నామన్నారు. ఇది భారత న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజని ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్యానికి, న్యాయ వ్యవస్థకు మంచివి కావని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మునగాల రవీందర్, జాయింట్ సెక్రెటరీ గుర్రం బాబు,స్పోరట్స్ సెక్రటరీ మారపాక ప్రలక్ష్మణ్, లైబ్రరీ సెక్రెటరీ అమరోజు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పనికర శ్రీశైలం, న్యాయవాదులు జోగు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వానస్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యు అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ ఏటీసీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమలు అవుతున్న వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, ఏటిసి ప్రిన్సిపల్ ఎన్. బాబు ఏటిసి ఇంచార్జ్ ఉప్పలయ్య, రాజేశ్వర్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన

### పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్

### మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

### కిష్టాపురం చెక్‌పోస్టు ను పరిశీలించిన కలెక్టర్

రాయపర్తి, అక్టోబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య):స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ





గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరగాలని, భద్రతాప రంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు.అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రక్కన నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ సత్య శారద పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ళను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం వరంగల్ జిల్లా సరిహద్దు కిష్టాపురం క్రాస్ రోడ్ లో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, హౌసింగ్ డి ఈ గణపతి, డి బి సి డి వో పుష్పలత తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ ఎంపీ ఓ కూచన ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి

### ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కోనుగోలు చేయాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

ములుగు, సూర్యప్రతినిధి/ఏటూరునాగారం అక్టోబర్ 7 (మేజర్ న్యూస్): జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఏటూరు నాగారం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, తాడ్వాయి, గోవిందరావుపేట పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ (వానకాలం) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సైతం గన్ని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం



కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. వానకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్సఅప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాంపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి

### ఎంపిడివో కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన: జిల్లా కలెక్టర్ సత్యశారద

వర్ధన్నపేట అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. మంగళవారం వర్ధన్నపేట ఎంపిడివో కార్యాలయాన్ని సందర్శిం



చి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి, వ్యయ





పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రీయ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబందించి తీసుకోవాలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విదానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరగాలని భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మం డలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేం ల్లో ఉన్న మౌళిక సదుపాయాలు, ర్యాంపులు, దివ్యగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితరఅంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావారణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యార్థుల పఠన సామార్థ్యాన్ని పరిశీలించి ఇష్టపడి చదివి భావి భారత పౌరులుగా కావాలని ఆకాంక్షించారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం మిక్స్డ్ వెజిటేబుల్ కర్రీ వడ్డించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లును ఆదేశించారు. వర్ధన్నపేట ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని వెంకట్రామ్మపల్లి గ్రామంలో ఇళ్ల లబ్దిదారు నిర్మించిన ఇందిరమ్మ గృ హాన్ని పరిశీలించి షాబాషా దంపతులను అభినందించారు. కలెక్టర్ వెంట సిఈవో రాంరెడ్డి, డిపిఓ కల్పన, హౌసింగ్ పిడి గణపతి, డిబిసిడి పుష్పలత, నోడల్ అధికారులు తహాశీల్దార్ విజయ్ సాగర్, ఎంపిడివో వెంకటరమణ, తదితరులు పాల్గోన్నారు.

# ఏటీసీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### పరికరాలు సకాలంలో అమర్చకపోవడంతో అసంతృప్తి

### విద్యార్థుల శిక్షణకు అవసరమైన సదుపాయాలను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, అక్టోబర్ 07, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రం లోని ఏటీసీ కేంద్రాన్ని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు వేసి అధునాతన సాంకేతిక కేంద్రంగా సత్వారం యంత్రాలు, తరగతి గదులు పూర్తిస్థాయిలో అందుబాటు తేవాలని కళాశాల ప్రిన్సిపాల్ ను అధ్యాపకులను ఆదేశించారు. పరికరాలు సకాలంలో అమర్చుకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పరికరాలు ఏర్పాటు విషయంలో ఏర్పడిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంపై ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు. విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని పరికరాలు ఏర్పాటును వేగవంతం చేయాలని, కేంద్ర నిర్వహణలో పారదర్శకత, సమర్థత పాటించాలని, నిర్లక్ష్యన్ని తావివ్వొద్దని హెచ్చరించారు. విద్యార్థుల శిక్షణకు



అవసరమైన అన్ని సదుపాయాలు వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకోరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీ ఓ వీరస్వామి, ప్రిన్సిపాల్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి



వరంగల్, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా వారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చు అనడానికి వాల్మీకి మహర్షి జీవితం నిదర్శనమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.కలెక్టరేట్లో గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఎంపిటిసి, జడ్పీటీసి ఎన్నికలకు

## మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 7 మేజర్ న్యూస్ : జిల్లాలో 12 మండలాల లోని 12 జడ్పీటీసీ స్థానాలకు, 134 ఎంపీటీసీ ఎన్నికల సిబ్బంది ఎంపిక సందర్బంగా మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నిర్వహించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పీటీసి ఎన్నికల నిర్వహణకు మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియను సంబంధిత జడ్పి అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు గాను పి.ఓ.లుగా 940, ఏ.పి.ఓ.లుగా 940, పోలింగ్ అధికారులుగా 2373 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక చేసిన ఎన్నికల అధికారులకు ఎన్నికల నిర్వహణ పై మండల కేంద్రాలలో ఈ నెల 10 వ తేదీన శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పి సి.ఈ.ఓ.మాధురీ షా, డిప్యుటీ సి.ఈ.ఓ. సరిత, డి.పి.ఓ.స్వరూప, డి.ఎల్.పి.ఓ. వెంకటరెడ్డి, ఈడీఎం గౌతమ్, మాస్టర్ ట్రైనీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.





## సూర్య ఎఫెక్ట్ కదిలిన యంత్రాంగం

## కలెక్టర్ ఆదేశాల మేరకు సమ్మక్క జాతర గుట్టను సందర్శించిన మైనింగ్ ఏడి రవిశంకర్

### అక్రమార్కులపై చర్యలు తీసుకుంటా



కమలాపూర్ అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: సూర్య పత్రికలో ప్రచురించిన 'గుట్టుచప్పుడు కాకుండా గుట్టను మింగేద్దాం' అనే కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మైనింగ్ ఏడి రవిశంకర్, క్వాలిటీ ఇన్స్పెక్టర్ చంద్రకళ ను సమ్మక్క గుట్ట పరిశీలన కోసం పంపించారు. గుట్టను సందర్శించిన అధికారులు పంచనామా చేసి రిపోర్ట్ ను జిల్లా కలెక్టర్ కి అందించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా గుట్టను తవ్వి మట్టిని అమ్ముకున్న వారికి త్వరలో నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమ్మక్క గుట్టను కాపాడటం కోసం కీలక పాత్ర పోషించిన సూర్య రిపోర్టర్ ను జాతర కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు అభినందించారు. పాత్రికేయులు సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై కళం తో ఎక్కుపెట్టి ఎంతటి వారినైనా కదిలించగలిగే సత్తా కలిగిన వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్, ఎస్సై మధు, ఆర్ ఐ లు,జాతర కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, సీనియర్ నాయకులు గంధసిరి బిక్షపతి, పుల్ల మహేందర్, మాట్ల రాజేష్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకోవాలి

### ఖర్చులకు సంబంధించి పక్కాగా లెక్కలు

### అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్ 07 మేజర్ న్యూస్:ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకోవాలని ఖర్చులకు సంబంధించి పక్కాగా లెక్కలు ఉంటాయని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ మిని సమావేశపు హాలులో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రచార ఖర్చులకు సంబంధించి రేట్ చార్ట్ నిర్దేశించే అంశంపై డిపిఓ, ఆడిట్ అధికారులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఎంపిటిసి జడ్పిటిసి గ్రామ పంచాయతీలు, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఖర్చులను పర్యవేక్షించడానికి రేట్ చార్ట్ రూపొందించినట్లు తెలిపారు. ఈ రేట్ చార్ట్ ప్రకారం, ప్రతీ ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీ, పోస్టర్, ప్రచార వాహనాల అద్దె, ప్రకటనలు, ఇతర ప్రచార ఖర్చులు స్థానిక రేట్ల ఆధారంగా అభ్యర్థులు ఖర్చులో జమచేయబడతాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు పార్టీలు ఎన్నికల ప్రక్రియకు సహకరించి, సమయానికి అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఆడిట్ అధికారి మానస, డిపిఓ శ్రీలత, డిపిఆర్ఓ శ్రీనివాస్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం చీఫ్ జస్టిస్ పై దాడికి న్యాయవాదుల నిరసన

### విధుల బహిష్కరణ




వరంగల్ లీగల్: అక్టోబర్ 7: మేజర్ న్యూస్ (సూర్య) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి పై సోమవారం జరిగిన దాడిని వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టుల న్యాయవాదులు తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కోర్టు విధులు బహిష్కరించి ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు విధులకు ఆటంకం ఏర్పడింది.ఈ క్రమంలో వరంగల్ ,హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్య నారాయణ లు మాట్లాడారు. రోజు రోజుకు శిథిలమౌతున్న విలువలు, పెరిగిపోతున్న వికృత పోకడల మనుషుల మధ్యన కంపుకొడుతున్న మతాల దుర్గంధం మూర్ఖులు మాత్రమే సహేతుకమైన వాదనలకు బదులు హేయమైన దాడులకు పాల్పడుతారని, ఇటీవల ఈ దుర్మార్గ సంస్కృతి పెరిగిపోయిందని అభిప్రాయపడ్డారు. న్యాయవ్యవస్థ గౌరవమే ప్రజాస్వామ్య మూల స్తంభమని, దాన్ని ఈ దేశ ప్రజలు,లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, పార్టీలకు, వర్గాలకు, కుల మతాలకు అతీతంగా గౌరవించి,కాపాడుకోవాలన్నారు .సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి పై జరిగిన అవమానకర దాడి పట్ల వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ చర్యను ఖండిస్తున్నామన్నారు. ఒక విగ్రహానికి సంబంధించిన ఓ కేసు పిటిషన్ను సుప్రీంకోర్టు ఇటీవల కొట్టివేసిన నేపథ్యంలో ఈ దాడి యత్నం జరిగినట్లుగా తెలుస్తోందన్నారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద బౌతిక దాడి ప్రయత్నం వంటి ఉన్మాద చర్య కేవలం వ్యక్తిపై దాడి మాత్రమే కాదని దేశ న్యాయ వ్యవస్థ గౌర వం పై జరిగిన దాడిగా చూడాలని,ఇలాంటి అసభ్యకర ప్రవర్తన భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానపరచే చర్యగా పేర్కొంటూ, సర్వోన్నత న్యాయ పీఠాన్ని అవమానించేలా దాడి చేయడం అత్యంత గర్హనీయమన్నారు.భారత రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ, న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం తీవ్రంగా ఖండించదగిన విషయం అన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, సాధారణ పౌరులు కూడా కలసి న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడే దిశగా సదా అప్రమత్తంగా ఉండాలని, సమాజం ఇటువంటి ఉన్మాద చర్యలను ఏకగళంతో తిరస్కరించి, తిప్పికొట్టి న్యాయ వ్యవస్థ పట్ల గౌరవాన్ని నిలబెట్టే బాధ్యతను స్వీకరించాలన్నారు.న్యాయమూర్తులపై గానీ, న్యాయవాదులపై గానీ భౌతికంగా జరిగే దాడులను ప్రతి న్యాయవాది, ప్రతి న్యాయమూర్తి న్యాయ వ్యవస్థ రక్షణ కోసం నినదిస్తూ ఇటువంటి చర్యలను ముక్త కంఠంతో ఖండించాలన్నారు.ఈ క్రమంలో ప్రస్తుతం న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును వెంటనే తీసుకురావాలని అదే పరిధిలోన్యాయమూర్తుల రక్షణను కూడా చేర్చడం అత్యావసరమని భావిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా న్యాయ సమాజ మంతా పార్టీలకు, వర్గాలకు, కులమతాలకతీతంగా, లౌకిక ప్రజాస్వామ్య పంథాలో నిరసన వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దేశవ్యాప్తంగా న్యాయవాద సంఘాలు ఏకమై, న్యాయవ్యవస్థ గౌరవాన్ని ఉన్నత ఆదర్శాలను, ప్రజాస్వామ్య పద్ధతిలో కాపాడే దిశలో ,రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ పాలకులపై కూడా కుల, మత, వర్గ రాజకీయాలకు అతీతంగా ఇలాంటి చర్యలు భవిష్యత్తులో జరుగకుండా చూడాల్సిన బాధ్యత వుందని ,వారు ఏ మాత్రం ఇటువంటి చర్యలను ఉపేక్షించ రాదని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక జయకర్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల ప్రధాన కార్యదర్శులు డి రమాకాంత్, కొత్త రవి, ఇరు జిల్లాల బార్ కార్యవర్గాలు, పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.






# స్మృతి వనం - గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి

హన్మకొండ, అక్టోబర్ 7:హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మంగళవారం స్మృతి వనం – గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ను కేర్ అండ్ క్యూర్ సంస్థ ఆధ్వర్యంలో, ఆ సంస్థ వ్యవస్థాపకుడు మరియు గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆచార్య రవి కుమార్ వెలుదండి రూపొందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పచ్చదనాన్ని పెంపొందించడం మరియు పర్యావరణ సమతుల్యతను స్థాపించడం అని తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల సహకారం కూడా అత్యావసరమని ఆయన అన్నారు.మీ మొక్కతో వరంగల్ భవిష్యత్తు అనే నినాదంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా పౌరుల్లో పర్యావరణ అవగాహనను పెంపొందించి, భవిష్యత్తు తరాల కోసం హరిత భవిష్యత్తు నిర్మించడమే లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆచార్య రవి కుమార్ వెలుదండి మాట్లాడుతూఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని సృష్టించడం అన్నారు. ప్రతి పౌరుడు హరిత వరంగల్ నిర్మాణంలో భాగస్వామి కావాలి, అని పిలుపునిచ్చారు.ప్రాజెక్టో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 'స్మృతి వనాలు' ఏర్పాటు చేయబడతాయి. వీటిలో ప్రజలు తమ కీర్తిశేషుల జ్ఞాపకార్థం మొక్కలు నాటే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ నిర్వాహకులు ప్రజలందరినీ తమ వంతు పాత్రగా ప్రతి ఇంటి వద్ద కనీసం ఐదు మొక్కలు నాటాలని, ఈ తరం మరియు రానున్న తరాలకు పచ్చదన వారసత్వాన్ని అందించాలని కోరారు.





# మావోయిస్టు నేత లొంగుబాటు




## వివరాలు వెల్లడించిన సిపి సన్ ప్రీత్ సింగ్

## రివార్డు చెక్కు అందజేత

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 07, మేజర్ న్యూస్ : నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి, సౌత్ బస్తర్, డివిజనల్ కమిటీ సభ్యుడు, దండాకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి చెందిన మంద రూబెన్‌కన్నన్నమంగన్నసురేష్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎదుట మంగళవారం లొంగిపోయాడు. లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపాడు గ్రామానికి చెందిన మంద రూబెన్‌కన్నన్నమంగన్నసురేష్ 1979 సంవత్సరంలో కాజీపేటలోని ఆర్. ఈ.సిలో హాస్టల్ మెస్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో రాడికల్స్ యూనియన్స్ నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, ఒక్కప్పటి ఆర్. ఈ.సి పూర్వ విద్యార్థి నంబాల కేశవరావు పిలుపు నందుకొని మావోయిస్టు పార్టీ లో చేరి అజ్ఞాతంలోనికి వెళ్లిపోయినట్లు తెలిపారు. 1981సంవత్సరం నుండి 1986 వరకు నేషనల్ పార్క్ దళ కమాండర్ లంక పాపిరెడ్డి నాయకత్వంలో దళ సభ్యుడుగా కుంట, బస్టర్ ప్రాంతాల్లో పనిచేసినట్లు పేర్కొన్నారు. 1987లో మావోయిస్టు పార్టీ నాయకత్వం రూబెన్ ను ఏరియా కమిటీ సభ్యుడిగా అప్పగించినట్లు తెలిపారు. 1991లో అనారోగ్య కారణంగా చికిత్స కోసం కొత్తగుడెం కు వెళుతున్న సమయంలో చత్తీస్గఢ్ పోలీసులు అరెస్ట్ చేసి జగదల్పూర్ జైలు తరలించగా, ఒక సంవత్సరం అనంతరం రూబెన్ మరో ముగ్గురు ఖైదీలతో కలసి జైలు నుండి తప్పించుకున్నాడని పేర్కొన్నారు. 1992 లో జైలు నుండి తప్పించుకున్న రూబెన్ తిరిగి మావోయిస్టు పార్టీ లో కలిసి ఏరియా కమిటీ సభ్యుడిగా కుంట, అబుజ్ మడ్ ప్రాంతాల్లో 1999 వరకు పనిచేశాడన్నారు. ఇదే సంవత్సరంలో సెంట్రల్ కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాస్ రామన్న గోపన్న నేతృత్వంలో బీజాపూర్ జిల్లా, గుండ్రాయి గ్రామానికి చెందిన పొడియం భీమే తో రూబెన్ కు వివాహం జరిపించారు. 2005 సంవత్సరం డివిజన్ కమిటీ సభ్యుడి పనిచేస్తున్న సమయంలో అనారోగ్య కారణంగా పార్టీ ఆదేశాలతో రూబెన్ గుండ్రాయి గ్రామంలోనే భార్య, పిల్లలతో నివాసం ఉంటూ కోళ్లు, గొర్రెలు ఫారాలు నిర్వహిస్తూనే స్థానిక గ్రామ కమిటీలతో కలసి చురుకుగా పని చేసే వారిని, ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ నాయకులతో పాటు దళ సభ్యులకు షెల్టర్,



భోజన వసతులను కల్పిస్తూనే పోలీసుల కదలికలను గమనిస్తూ మావోయిస్టులకు సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యం తో బాధపడు తున్న రూబెన్, ఉద్యమంలో పాల్గోడంలో శరీరం సహకరించకపోవడం ముఖ్యంగా మావోయిస్టు సిద్దాంతాలకు కాలం చెల్లిపోవడం, ప్రజలకు మావోయిస్టులపై వ్యతిరేకత రావడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించాలని నిర్ణయించుకొని పోలీసుల ఎదుట రూబెన్ లొంగిపోవడం జరిగిందని సీపీ తెలిపారు.

### రూబెన్ పాల్పడిన నేరాలు

కుంట దళ సభ్యుడిగా పనిచేసే సమయంలో పెద్ద కెడు వాల్, పండోడు, పిడిమాల్, బండారిపాడు గ్రామాలకు చెందిన గ్రామస్తులను దళ సభ్యులతో కలసి హత్యలు చేయడంతో పాటు,ఎలమకొండా గ్రామ సర్పంచ్ ను హత్య చేసిన సంఘటనల్లో నిందితుడని తెలిపారు. 1988లో గొల్లపల్లి-మారాయి గూడ మార్గం లో పోలీసుల కాన్వాయి పై మావోయిస్టుల కలసి 20 మంది సి. ఆర్. పి ఎఫ్ పోలీసులను దారుణంగా హత్య చేసి వారి ఆయుధాలను పట్టుకొని పోయిన సంఘటనలో నిందితుడు అని పేర్కొన్నారు. 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడు గోపన్నతో కలసి తుర్లపాడు పోలీస్ స్టేషన్ పై దాడి చేసిన ఘటన లో రూబెన్ నిందితుడు. రూబెన్ పై 8లక్షల రూపాయల రివార్డ్ ఉందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# ఘనంగా కొమురం భీం 85వ వర్ధంతి వేడుకలు



తాడ్వాయి అక్టోబర్ 07మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో ఘనంగా కొమురం భీం 85వ వర్ధంతి ఆదివాసులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం అడవి బిడ్డల హక్కులకై పోరు చేసిన ఉద్యమ కెరటం గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్, స్వామి, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి,మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ ,జిల్లా అధ్యక్షుడు పాయం కోటేశ్వరరావు,సమ్మక్క,చంద మహేష్ ,వంక నరేష్,ఇర్ప స్వామి ,ఉదయ్,బంగారి అజయ్ , గౌరబోయిన మోహన్ రావు, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు ఆదివాసీ ప్రజలు తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

గీసుగొండ అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన కోతి ఎల్లమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె అంత్యక్రియల సహాయార్థం గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ రూ.5వేలు పంపగా గీసుకొండ సోషల్ సర్వీస్ టీం కన్వీనర్ కర్ణకంటి రాంమూర్తి,మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పసుల రాజేందర్,సంపత్,నవీన్,కిశోర్,కోతి శివరాజ్ ,సుమన్,నవీన్,సాదు రాజేష్, తుప్పతుర్తి దేవేందర్,పుచ్చ మొగిలి,కంకణాల ఎల్లస్వామి, నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు .

# డెంగ్యూ జ్వరంతో చిన్నారి మృతి

## భాదిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నెక్కొండ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన గాండ్ల అనిల్ కుమార్ కుమార్తె గాండ్ల సహస్ర(జాను)(09) గత నాలుగు రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది పడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం కన్నుమూసింది. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం గ్రామానికి



చేరుకొని సహస్ర భౌతిక గాయానికి పూలమాలలు వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని మనో ధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘాని సూరయ్య,మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, ఉప సర్పంచ్ రజిత- కుమార్ కుమారస్వామి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి జయంతి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,కార్యక్రమంలో పాల్గొన్న బిసి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్,లు ఉన్నారు.

### రానున్న ఎన్నికలకు స్ట్రాంగ్ రూమ్

## ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలన

**ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



కాటారం, అక్టోబర్ 07, మేజర్ సూర్య న్యూస్: రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాటారంలో పర్యటించారు. కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూమ్, ఓట్లు లెక్కింపు నాకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూముల భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు, ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, లెక్కింపు గదులలో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిడివోలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాల కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, మూడు చక్రాల సైకిళ్ళు అందుబాటులో ఉంచేలా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీ ఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

**చికిత్స పొందుతూ ప్రియుడు మృతి,చికిత్స పొందుతున్న ప్రియురాలు**

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 07,మేజర్ న్యూస్(సూర్య): మనస్పర్ధలతో ప్రేమ జంట ఆత్మహత్య యత్నం చేసుకోగా ప్రియుడు మృతి చెంది ప్రియురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.పోలీసులు,బంధువుల కథనం ప్రకారం తాటికొండ గ్రామానికి చెందిన మారపాక అంజయ్య రేణుక దంపతుల కుమారుడు మారపాక అన్వేష్ (22) అనే యువకుడు పెద్ద పెండ్యాల గ్రామానికి గద్దం దాను ఎలిశా దంపతుల కుమార్తె గద్దం పావని (20) అనే యువతి ఇద్దరు ప్రేమించుకున్నారు.వారిద్దరి ఇష్టపూర్వకంగా అన్వేష్ ఇంట్లోనే గత మూడు నెలలుగా ఉంటున్నారు.వారి ఇద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో మనస్తాపం చెందిన వారు సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగారు.బంధువులు వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం వారిని వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ ప్రియుడు మృతి చెందాడు. ప్రియురాలు చికిత్స పొందుతుందనిసీఐ తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు శవ పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టు మార్టంకు పంపించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.వేణు తెలియజేశారు.

# ప్రింటింగ్ ప్రెస్ ల యజమాన్యం ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలి




## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: ప్రింటింగ్ ప్రెస్ ల యజమాన్యం కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారంజిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ప్రింటింగ్ , ముద్రణ యాజమాన్యం తో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ జి. సంధ్య రాణి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన లు పాల్గొని ప్రింటింగ్ మరియు ముద్రణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల ప్రింటింగ్ ప్రెస్ ల యాజమాన్యం కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ముందస్తుగా తెలియజేయుటకు నిబంధనలతో కూడిన పత్రాలు వారికి అందించాలని పేర్కొన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని నిబంధనలను అనుసరించి ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, మొదలైన ముద్రణ ప్రచురణాలు నిబంధనల మేరకు అనుబంధం ఏ అనుబంధం బి లను సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు పూరించి ఇచ్చినట్లయితే వాటిని ముద్రించాలని పేర్కొన్నారు. అవగాహన సదస్సులో వరంగల్ జిల్లాలోని వివిధ ప్రింటర్స్ యజమాన్యం పాల్గొన్నారు.



# బిజేపి కనుసన్నల్లో దేశ ఎన్నికల సంఘం

## ఓటు చోరికి పాల్పడుతున్న బిజేపి ప్రభుత్వం




వర్ధన్నపేట అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బిజేపి పార్టీ చేసిన ఓటు చోరికి వ్యతిరేకంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధన్నపేట పట్టణ కేం ద్రంలోని అంబేద్కర్ సెంటర్ సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడి పవిత్ర హక్కు అని ఆ హక్కుని చోరీ చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుం దని తెలిపారు. బిజేపి ఓటు దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమీషన్ను విజ్ఞప్తి చేస్తాం అని ఎంపి కడియం కావ్య అన్నారు.ఎమెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ఓటు హక్కును నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశవ్యాపంగా ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచిందన్నారు. దేశ ఎన్నికల సం ఘం బిజేపి కనుసన్నల్లో నడుస్తు దొంగ ఓట్లు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. పార్టీ సీనియర్ నేత రాహుల్గాంధీ ప్రజలు క్షేత్రస్థాయి నుంచి దేశస్థాయి వరకు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలో కీలకమైన ఓటు వ్యవస్థను ధ్వంసం చేస్తూ అధికారం కోసం బిజేపి చేస్తున్న తంతును బహిర్గతం చేయడం మా బాధ్యత అన్నారు. ఈ విషయాన్ని గ్రామం నుంచి దేశస్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కలిగించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, పార్టీ వర్ధన్నపేట మున్సిపలిటి ఇంచార్జీ అనిమిరెడ్డి కృష్ణరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు తూళ్ల రవి, మం డల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, యూత్ విభాగం అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, కొండేటి బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.



# అధ్వానంగా వెంకటాపురం ఆర్టీసీ బస్టాండ్

## పట్టించుకోని ప్రజాప్రతినిధులు

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 7 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోరాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామ



ని తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నారు.అవి మాటలకే పరిమితమయ్యాయి. కొన్నేళ్లుగా వెంకటాపురం ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా మారింది.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇక వర్షాకాలం వస్తే చాలు. వెంకటాపురం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణమంతా బురదమయంగా మారు తుంది. అసలు బస్టాండ్ లేదా చేరువ అన్నట్టు తలపిస్తుంది.పలు సార్లు ప్రయాణికులు ఈ బురదలో వాహనాలు జారిపడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. బస్టాండ్ మెయిన్ దారి పెద్ద పెద్ద గుంటలతో బస్సులు బస్టాండ్ లోకి వెళ్లకుండా తయారైంది బస్సులో మెయిన్ రోడ్డు మీద ఆగి పోవడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారుదీంతో బస్టాండ్ కు వెళ్లాలంటే ప్రయాణికులు జంకే పరిస్థితులు ఏర్పడ్డాయి. అదేవిధంగా బస్టాండ్ వెనుక చెత్త చెదారం తో కూడిన బురద దీంతో దోమలు ఈగలతో దుర్వాసన రావడంతో ప్రయాణికులు జంకుతున్నారు. వెంకటాపురంఆర్టీసీ బస్టాండ్ కు హనుమకొండ హైదరాబాద్ భద్రాచలం నలుమూలల నుంచి బస్సులు వస్తుంటాయి.రోజుకు వేలాది మంది ప్రయాణం చేస్తుంటారు.లక్షల్లో ఆదాయం వస్తున్నా.బస్టాండ్ మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. వెంకటాపురం పట్టణం మేజర్ గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత బస్టాండ్ అధ్వాన్న పరిస్థితి రోజురోజుకూ దారుణంగా తయారైంది.మంత్రి సీతక్క తుమ్మల నాగేశ్వరరావు వంటి పలు రాజకీయ నేతలు జిల్లాలో ఉన్న



ప్రయోజనం ఏం లేదని స్థానికులు మండిపడుతున్నారు.వర్షం వచ్చినప్పుడు బస్టాండ్ ను పరిశీలించే నాధుడే కరువయ్యాడు తప్ప అధికారులు చేసిన అభివృద్ధి మాత్రం శూన్యమని ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పం దించి ఆచరణకు నోచుకోని వెంకటాపురం బస్టాండ్ ను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ పార్టీ కోల్పోయింది

### ప్రజలు అభద్రతతో, అసహనంతో ఉన్నారు

### సమిష్టి సమన్వయంతో పని చేస్తే బిఆర్ఎస్ గెలుపు తథ్యం

### బిఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ నాయక్

గోవిందరావుపేట, అక్టోబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య): ఎన్నికల వాగ్దానాల ను అమలు చేయడంలో ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కోల్పోయిందని బిఆర్ఎస్ పార్టీ నేతలు సూడి శ్రీనివాస్ రెడ్డి, లకావత్ నరసింహ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు లకావత్ నర్సింహ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ 22 నెలల కాలంలోనే ప్రజల విశ్వసాన్ని కోల్పోయింది అని ఇంత తక్కవకాలంలో ఈ పరిస్థితి తెచ్చుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీకి ఈ స్థానిక ఎన్నికలలో ప్రజలు





ఓటువేయారు అని అన్నారు. బుటకపు హామీలతో మోసపోయిన ప్రజలు కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని తెలుసుకున్నారని, ఇక ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైనట్టే అని పేర్కొన్నారు. అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ నాయక్ మాట్లాడుతూ ఈ స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం నల్లేరుపై నడకే అని అధిక మెజారితో అన్ని జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లను గెలిపించాలని కోరారు. అభ్యర్థులు, పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ మోసాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి కాంగ్రెస్ భాకి కార్డులను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాంచెందర్ నాయక్, వెలిశాల స్వరూప, ఆలూరి శ్రీనివాసరావు, లకావత్ చందూలాల్, మండల కమిటీ బాద్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఆశావహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ స్థానిక ఎన్నికల బరిలో సిద్ధం

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాళ్లూరు లక్ష్మణరావు



వెంకటాపురం పూడూరు అక్టోబర్ 7 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండల తెలుగుదేశం పార్టీ స్థానిక ఎన్నికల బరిలో సిద్ధం. ఉన్నదని తెలుగుదేశం పార్టీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు డు తాళ్లూరు లక్ష్మణరావు పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరు పట్టాభి రామారావు ఆ లోకం సంజీవ రావు పోలిన నవీన్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి స్థానిక ఎన్నికలకు దేశం పార్టీ సిద్ధంగా ఉన్నాం అని తెలియజేయడం జరిగింది.



# ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలి

### అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

### జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి



తాడ్వాయి అక్టోబర్ 07మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ. తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాలొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులందరూ టార్పాలిన్ కవర్లు ఎక్కువగా ఉంచుకోవాలన్నారు. ఐకెపి,సమ భావన సంఘాల సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు,తదితర సంస్థల ద్వారా జిల్లాలో సుమారు 175 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం



ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో పొందుపరచాలన్నారు.కొనుగోలు రవాణా, డ్రై మిషన్,ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మ్యాచ్చర్స్, ఆటోమేటిక్ జాలి మిషన్లు, ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని కేంద్రాలలో గన్ని సంచులు, అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిదదంగా ఉండాలి ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్యాడి సెంటర్లను శుభ్రంగా ఉండేలా ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను,హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం ఆన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని,సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్ధార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్, సీఈఓ స్వాతి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం 85వ వర్ధంతి



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 7 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసుల ఆరాధ్య దైవం కొమురం భీం 85వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆదివాసి పెద్దలు పాయం నాగేశ్వరరావు పశువుల సూర్యనారాయణ ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ పూనెం రామచంద్రరావు,పర్శిక సతీష్, చింత సోమరాజు,చింత సమ్మయ్య, కుచ్చంటి చిరంజీవి మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి జల్ జంగిల్ జమీన్ నినాద సృష్టికర్త అయిన కొమరం భీం 85వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కొమురం భీం ఆశయాల కోసం, హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి అమరుడైన వీరుడు కొమరం భీం ఆయన బాటలో నడవాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు ఐదవ షెడ్యూల్ ఏరియాలో స్థానిక సంస్థల ఎలక్షన్ లో గిరిజనేతరుల రిజర్వేషన్ ను రద్దు చేయాలి. 5వ ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు




చేయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇర్ప లక్ష్మి ,సొర్లం నరసమ్మ,అట్టం అంజలి కుమారి, కనితి వెంకటకృష్ణ,కుంజమహేష్,తుర్స కృష్ణ బాబు,తాటి రాంబాబు, ఉండం రామచంద్ర ప్రసాద్, సురిటీ దీపక్, తాటి నాగరాజు,గట్టుపల్లి సంజయ్ ఆదివాసి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజేఐపై దాడి హేయనీయం

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల చారి

### ములుగు కోర్టు ఎదుట న్యాయవాదుల నిరసన




ములుగు టౌన్, అక్టోబర్7, మేజర్ న్యూస్ సూర్య : భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రదాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై న్యాయవాది దాడి చేయడం హేనీయమని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చక్రవర్తుల వేణుగోపాల చారి అన్నారు. మంగళవారం ములుగులోని కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలవుదినంగా ప్రకటించి న్యాయవాదులంతా దాడిని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలచారి మాట్లాడుతూ న్యాయవాది అయ్యి ఉండి సంయమనం పాటించకుండా దాడి చేయడం సరికాదన్నారు. ఏ విషయానికైనా దాడి ప్రత్యామ్నాయం కాదన్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగోజు భిక్షపతి, న్యాయవాదులు మస్రగాని వినయ్ కుమార్, వెంకటేశ్వర్లు, బొల్లి సారంగపాణి, సుధాకర్, స్వామిదాస్, ఓ.రాజేందర్, ఎం.అశోక్, విజయ్ కుమార్, రాజ్ కుమార్, చంద్రయ్య, అర్చ, వెంకటేష్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు కొమరం భీం



**ఆదివాసి తోటి తెగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - కొడప రఘు**

**ఘనంగా కొమురం భీం 85వ వర్ధంతి వేడుకలు**

గీసుగొండ అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): జల్ జంగల్ జమీన్ కోసం, ఆదివాసీ హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన పోరాట వీరుడు కొమురం భీం అని ఆదివాసి తోటి తెగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప రఘు అన్నారు.మంగళవారం ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరం భీం 85వ వర్ధంతి వేడుకలు వరంగల్ జిల్లా ఆదివాసి తోటి తెగ తుడందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం రాజేందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి తోటి తెగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప రఘు కొమురంభీం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమరం భీము స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 27 న అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీమ్ వీరమరణం పొందాడని,అప్పటి నుంచీ ఆ తిథి రోజునే కొమరం భీమ్ వర్ధంతి జరుపుకోవడం ఆదివాసీల ఆనవాయితీగా వస్తుందన్నారు.ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీమ్ స్వయంపాలన,అస్తిత్వ ఉద్యమాల వేగుచుక్క,భీం పోరాట పంథానే చివరకు సరైన మార్గమని,తన జాతి ప్రజలను విముక్తి చేస్తుందని అక్షరాల నమ్మిన ఆదివాసీ పోరాట యోధుడు అని అన్నారు.ఆదిలాబాద్ అడవుల్లో భీం పోరాటం జరిగి నేటికి డబ్బై రెండు ఏళ్లు పూర్తి కావస్తుందని,ఇప్పుడు ఒక ప్రత్యేక సందర్భంలో భీం వర్ధంతిని ఆదివాసీ సమాజాలు జరుపుకుంటున్నాయని,స్వయంపాలన కోసం తెలంగాణ ప్రజలు అలుపు ఎరగకుండా ఉద్యమిస్తున్న సందర్భం నేడు ఉందన్నారు.దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయని,బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా,సంతాల్లు, తిరుగుబాటు చేశారని,జల్,జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారని,తమపై సాగుతున్న అన్ని రకాల దోపిడీ, పీడనలను ఎదిరించారన్నారు. గోండు తెగకు సంబంధించిన ప్రధాన్,తోటి,మన్నె,కోయ , కొలం తెగలే కాకుండా నాయకోప్డ్, ఆంధ్ ఇతర ఆదివాసీ తెగలు ఆదిలాబాద్లో నివసిస్తున్నాయన్నారు. ఇప్పుడు వీరి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.భీం పోరాటం చేసిన ప్రాంతంలో (జోడేఘాట్) నేటికి తాగడానికి నీళ్ళులేవు.సరైన సదుపాయాలు లేకపోవడంతో ఆదివాసీ సమాజాల జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నాయని,భీం పోరాటం జరిగి డ్బెఏళ్లు అవుతున్నా,ఆపోరాట స్ఫూర్తినేటికీ ఉందన్నారు.అది మరో ఇంద్ర పోరాట రూపంగా పెల్లుబకవచ్చని,ప్రభుత్వాలు మరో ఉప్పెన రాక మునుపే మేల్కొనాలని అన్నారు.అస్తిత్వ ఉద్యమాలు కొనసాగుతున్న నేటి ఈతరుణంలో,1940లోనే ఆత్మగౌరవం, స్వపరిపాలన పునాదులుగా కొమురం భీం సాయుధ తిరుగుబాటు చేశాడు. అతని ముందు చూపు వివిధ ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.బాబేఝురి లోద్దుల్లో పన్నెండు గూడేలపై రాజ్యాధికారం కోసం తుడుం మోగించిన కొమురం భీం వారసత్వం నేటికీ దండకారణ్యంలో కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి తోటి తెగ రాష్ట్ర కోశాధికారి షెడ్మాకి బిక్షపతి,కరీంనగర్ జిల్లా తోటి తెగ అధ్యక్షుడు కొడప కుమారస్వామి,ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు షెడిమాకి సదానందం, సోయం జగదీశ్వర్, సోయం లక్ష్మణ్,మాదన్న పేట గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి కొడప రవి,జిల్లా యువజన సంఘం సభ్యుడు సోయా. శివ సాయి,కొడప మహేశ్ పాల్గొని కొమురంభీం త్యాగాల స్ఫూర్తినీ మననం చేసుకున్నారు.



## క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన భూపెల్లి రాజు

కాటారం, అక్టోబర్ 07, మేజర్ సూర్య న్యూస్: క్రీడాకారులలో ఉన్న స్ఫూర్తిని వెలికి తీసే ఉద్దేశంతో వారికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకుడు భూపెల్లి రాజు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. మంగళవారం కాటారం మండలం ధన్వాడ లో జరుగుతున్న డి పి ఎల్ వన్ క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులతో పాటు మొదటి, ద్వితీయ విజేతలకు షీల్ లను బహూకరించనున్నట్లు భూపెల్లి రాజు తెలిపారు. క్రీడాకారులకు తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రాజును పలువురు ప్రశంసించారు.

## పంచాయతీ రికార్డుల తనిఖీ



కాటారం, అక్టోబర్ 07, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీని డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్ రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న పరిశుద్ధపరులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. కంపోస్ట్ ఎరువు తయారీని. పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించా లని పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కర్ణాకర్ కు ఆదేశించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడే సిపిఎం ను గెలిపించండి

**:సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సోమయ్య**

**కూనూరులో సిపిఎం లో చేరిన మహిళలు యువకులు**

**పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన సీపీఎం నేతలు**

జఫర్ గడ్ అక్టోబర్ 7 మేజర్ మేజర్ న్యూస్ సూర్య: స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా సర్పంచులుగా ప్రజా ప్రతినిధులుగా గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు రాపర్తి సోమయ్యలు కోరారు.మంగళవారం రోజున కూనూరు గ్రామంలో సిపిఎం పార్టీ సమావేశం రాయపురం బిక్షపతి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు రాపర్తి సోమయ్య పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు లు హాజరై నూతనంగా పార్టీలో చేరిన వారిని అభినందించారు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు సమాజంలో సగ భాగమైన మహిళలు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాట వీరవనితలు వీరనారి ఐలమ్మ మల్లు స్వరాజ్యము స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం పనిచేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూనూరు గ్రామంలో సిపిఎం జెండా ఎగురవేయాలని కోరారు ఈ సమావేశంలో పార్టీ మండల గ్రామ నాయకులు నక్క యాకయ్య శాగ యాదగిరి సకినాల కొమురయ్య ఇల్లందుల రామస్వామి ఎండి మున్వర్ పాషా బైకాని రాజు బైకాని కుమార్ కనకయ్య నాగరాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం లో మహిళలు యువకులు చేరిక



కునూరు గ్రామంలో సిపిఎం లో మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో చేరారు . సిపిఎం లో చేరిన వారిలో రాయపురం భాగ్య ఇల్లందుల జ్యోతి రాయపురం ఎలీషా రాయపురం రమ్య సకినాల చంద్రకళ ఓరుగంటి రమ సోడెం పద్మ శాగ లక్ష్మి అనుమాల విజయ బైకాని కల్పన సకినాల రాజకుమార్ సకినాల శివకుమార్ రాయపురం వెంకటేష్ అనుమాల ఉప్పలయ్య, కనక లక్ష్మి పార్టీ ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు చేరిన వారిని పార్టీ జిల్లా నేతలు అభినందించారు ఈ చేరికలతో కూనూరులో సిపిఎం పార్టీ మరింత బలపడిందని పేర్కొన్నారు

# మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన ఘనత బిఆర్ఎస్‌దే

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ డోకా కార్డుల పంపిణీ**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**

టేకుమట్ల అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రం లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మిగులు రాష్ట్రంగా ఉండేదని అట్లాంటి రాష్ట్రాన్ని అధికారంలోకి వచ్చిన బి ఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంతోపాటు రామకృష్ణాపూర్( టి ) గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ డోకా కార్డు పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ





తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి మిగులు బడ్జెట్ ఉండేదని అట్టి రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పదేళ్ల పాలనలో అభివృద్ధి పనుల పేరుతో అందినంత దోచుకున్నారని, కెసిఆర్ కుటుంబ పాలన వలన ప్రజాధనం దుర్వినియోగం అయిందని, కెసిఆర్ మోసపూరితమైన వాగ్దానాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించారని, గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షల కోట్ల వడ్డీ కడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఖా డోకా కార్డు రూపంలో ఉన్న పత్రాన్ని వివరించారు, గడచిన 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ బాకీ కార్డు సృష్టించి ప్రజలను మరోసారి మోసం చేయడానికి బి ఆర్ ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని, అట్టి ప్రచారాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలందరూ తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నానని చెప్పి కాంగ్రెస్ పార్టీలో గెలుపొంది బీఆర్ఎస్ లో చేరి తన సొంత ఆస్తులను కాపాడుకునేందుకు పార్టీ మారారే తప్ప భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతల శ్రీనివాస్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సంగి రవి, పోలు దాసరి రాజేశం, వంగ నరేష్, ఎలబోయిన రాజేందర్, కోమాకుల రాజేందర్, వంగ కుమారస్వామి, కోరే చందు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు నూనెటి రమేష్, కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ (టి) గ్రామ శాఖ అధ్యక్షులు కౌడగాని అనిల్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బొల్లెపల్లి శ్రీకాంత్ గౌడ్, దుబ్యా ల గ్రామ శాఖ అధ్యక్షులు సంపత్ రావు, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పారామెడికల్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం



ములుగు రూరల్, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ పారా మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో పారామెడికల్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.స్వర్ణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ములుగులోని జీఎంసీలో 2025-26 విద్యా సంవత్సరానికి పారామెడికల్ డీఎంఎల్టీ, డీఎంఎస్ఓటీటీ కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఇంటర్మీడియట్ బైపీసీ, ఎంపీసీ పాసైన విద్యార్థులు అర్హులని, విద్యార్థులు ఈనెల 28 సాయంత్రం 5గంటల లోపు కళాశాలలో రూ.100 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## పందుల పెంపకందారులకు నోటీసులు

**గీసుగొండలో పందుల స్త్వైర విహారం కథనానికి స్పందన**



గీసుగొండ అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండలో పందుల స్త్వైర విహారం కథనానికి గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. మండలంలో పందుల పెంపకం దారులకు నోటీసులు అందచేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జనావాసాల నడుమ పందులు స్త్వైర విహారం చేస్తుండడంతో అంటు రోగాలు ప్రబలుతున్నాయని,గ్రామ ప్రజల నుండి పందుల సమస్యలపై పిర్యాదులు అందటంతో నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.పందులు పలు వీధుల్లో విచ్చలవిడిగా తిరగడంతో పారిశుధ్యం నెలకొంటుందని అన్నారు.పెంపకం దారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పెంపకం దారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారు

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**- మహబూబ్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో 30 కుటుంబాలు**

**- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**

రాయపర్తి,అక్టోబర్ 7(మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షంలో పని చేస్తోందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకువస్తున్నమన్నారు. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ్ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి ఆకుల సురేందర్ రావు,పెండ్లి మహేందర్ రెడ్డి,ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కంజర్ల ఎల్లయ్య, ఇల్లందుల భగవాన్, ఎండి నయీమ్, కుంట రమేష్,పాల్వంచ కోటేశ్వర్ వనజారాణి, పాల్గొన్నారు.

# వైద్యులు లేక రోగుల అవస్థలు

- సమయపాలన పాటించని వైద్యులు
- ఎప్పుడు వస్తారు  ఎప్పుడు పోతారు ఎవరికి తెలియదు
- డాక్టర్ రాక కోసం చెట్ల కింద ఎదురుచూస్తున్న రోగులు



ఆత్మకూరు అక్టోబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైద్య సిబ్బంది ఎప్పుడు వస్తారు ఎప్పుడు పోతారు ఎవరికి తెలియక రోగులు అవస్థలు పడుతున్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిని అనుకుని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వస్తారని రోగులు వచ్చి చూస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి వివిధ గ్రామాల నుండి రోగులు వివిధ బిపి షుగర్ జ్వరం వివిధ వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ వస్తే అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎంతో అవస్థలు పడుతూ అక్కడే చెట్ల కింద గద్దెల మీద కూర్చొని ఎదురుచూస్తున్నారు. డాక్టర్లు 10 గంటలకైనా రాకపోవడంతో దిక్కు తోచని స్థితిలో రోగులు కూర్చున్నారు. మేము అనారోగ్యంతో వస్తే సమయానికి డాక్టర్ లేకుంటే మా పరిస్థితి ఏంటి ? అని పలువురూ రోగులు వైద్యాధికారులను ప్రశ్నిస్తున్నారు. మేము వివిధ గ్రామాల నుండి ఎంతోఇబ్బంది పడుకుంటూ వస్తే ఇక్కడ వచ్చేసరికి వైద్య సిబ్బంది ఎవరు లేకపోవడంతో మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావట్లేదని అంటున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో ప్రాథమిక ఆరోగ్య సెంటర్ కు వచ్చి వైద్యం అందించాలని పలువురు రోగులు ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు జిల్లా వైద్యాధికారులు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలుపుతున్నారు. వైద్యాధికారులు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలుగా మార్చి మండల ప్రజలకు వైద్య సేవలు అందించాలని పలువురు గ్రామ ప్రజలు జిల్లా అధికారులను కోరుచున్నారు.

## న్యాయమూర్తి పై దాడి చేసిన

# న్యాయవాదిని ఉరి తీయాలి

- సిజేఐ పై దాడి ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు!
- మతోన్మాద శక్తుల దుష్టకృత్యాన్ని తిప్పి కొట్టాలి!
- డిఎస్పి జిల్లా కన్వీనర్ మైదం రవి
- డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్

!ఆత్మకూరు అక్టోబరు 07, మేజర్ న్యూస్ (సూర్య): భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచేవిధంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ ను బహిరంగంగా ఉరితీయాలని ధర్మ సమాజ్ పార్టీ(డిఎస్పీ) జిల్లా కన్వీనర్ మైదం రవి మహారాజ్,దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో డిబిఎఫ్,డిఎస్పీ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్‌పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ చర్యను ఖండించారు.ఇది కేవలం వ్యక్తిగత దాడి కాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడిగా వారు పేర్కొన్నారు.ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని సంఘ్ పరివార్ ఆశ్రయంతో బీజేపీ వీరిని పెంచి పోషిస్తో_ందని,సనాతన ధర్మాన్ని తామే కాపాడు తున్నామని చెప్పుకునే వీరు,రాజ్యాంగ విలువలను త్రొక్కేస్తున్నారని ఇది దేశ ప్రజలకు సిగ్గుపడే విషయమన్నారు.సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త అని అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీకగా అభివర్ణించారు.దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు దీనిపై స్పందించాలని మైదం రవి,చుంచు నరేష్ పిలుపు నిచ్చారు. ఈ ఘటనపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి,హెూం మంత్రి తక్షణమే స్పందించాలని వారు అన్నారు. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి అని అన్నారు.దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగుతోందని,రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు ఐక్యంగా నిలిచి కుట్రలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,డిబీఎఫ్ జిల్లా నాయకుడు మోరే ఐలయ్య,నాయకులు సంగే నాగరాజు,తనుగుల ప్రభాకర్,తంగెళ్లపెల్లి మహేందర్,కొమ్ము చిన్ని, జన్నారపు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు అండగా యూటీఎఫ్



డోర్నకల్ అక్టోబర్07: మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయులకు అన్ని వేళలా తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ అండగా ఉంటుందని డోర్నకల్ మండల విద్యాశాఖాధికారి అంగోతు.లక్ష్మా టీ.ఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వివేక్ అన్నారు  మంగళవారం మండల రిసోర్స్ సెంటర్ స్కూల్ ప్రాంగణంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో నూతనంగా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు యూటీఎఫ్ సర్వీసు బుక్కులను ఎంఈఓ ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఉపాధ్యాయులందరికీ వారి సర్వీస్ బుక్కుల్లో వారికి సంబంధించిన ప్రాథమిక వివరాలు నమోదు చేయించి, వాటిని వారికి అందించడం జరిగిందని ఉపాధ్యాయులందరూ నిరంతరం తమ వృత్తిపరమైన జ్ఞానాన్ని మెరుగుపరచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో నిబద్ధతతో కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యం.డి.అబ్దుల్ అజీజ్, శివప్రసాద్ ,లక్ష్మి ప్రసాద్,సోమనబోయిన శ్రీనివాస్,తేజశ్రీ సతీష్,రాజశేఖర్, నాగరాణి, త్రివేణి,హరిత, సందీప్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐపై దాడి అవమానవీయ చర్య



భీమదేవరపల్లి, అక్టోబర్ 07(మేజర్ న్యూస్ సూర్య): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై జరిగిన దాడి యత్నం అమానవీయ చర్య అని న్యాయవాది తాళ్లపల్లి మధుకర్ మంగళవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన దేశ న్యాయవ్యవస్థ గౌరవం, రాజ్యాంగ పరిరక్షణ పునాదులపై జరిగిన దాడిగా అభివర్ణించారు. సీజేఐపై దాడి ప్రజాస్వామ్యానికి, న్యాయవ్యవస్థ ప్రతిష్టకు సిగ్గుచేటని అన్నారు. న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడాలంటే, న్యాయమూర్తులు, కోర్టుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఇది రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అవ మానించే ఘటన అని మండిపడ్డారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## జిల్లా ఎస్పీని కలిసిన సీఐ సత్యనారాయణ,ఎస్ఐ క్రాంతి కిరణ్





కేసముద్రం,అక్టోబర్ 7: మహబూబాబాద్ జిల్లా లో నూతనంగా ఏర్పాటు చేసిన కేసముద్రం సర్కిల్ కు సీఐ గా విధులలో చేరిన వై. సత్య నారాయణ, కేసముద్రం నూతన ఎస్ఐ గా విధులలో చేరిన ఎస్ఐ జె.క్రాంతి కిరణ్ మంగళవారం మహబూ బాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం
- వాగ్దానాలు ఇస్తే తప్పకుండా నెరవేర్చాలి
- 24 గంటలు అందుబాటులో ఉండే నాయకున్ని
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ,అక్టోబర్ 07, మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ విఫలమైందని డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్ లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని గ్రామాలలో టిఆర్ఎస్ నాయకులను గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని వాగ్దానాలు ఇస్తే తప్పకుండా నెరవేర్చాలని అన్నారు. రెడ్యానాయక్ అంటే డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు 24 గంటల్లో అందుబాటులో ఉండే నాయకున్ని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటేశ్వరుని చేస్తామని అన్నారు. కానీ ఆ హామీ మాటలకే పరిమితమైందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తామన్న హామీని అమలు చేసి మహిళలను ఆదుకోవాలని అన్నారు. మహిళకు ఇవ్వవలసిన బతుకమ్మ చీరలు ఇవ్వకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా పనిచేసే డోర్నకల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ జెండాను ఎగురవేయాలి అన్నారు. రైతులను మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్కి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు అచ్యుతరావు,మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న,కాలు నాయక్, రాంబాబు,రవీందర్, సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు రఘు, సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.



# గులాబీ జెండా ఎగరడం ఖాయం

## - మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ





కొడకండ్ల అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలం లోని మంగళవారం వివిధ గ్రామంలోబీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లాస్టర్ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే జడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థలను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి లు పేరం రాము, దికొండ వెంకటేశ్వర్రావు, దికొండ రమేష్, దారావత్ జ్యోతి, కటారి కృష్ణమూర్తి,మేటి సోమరాములు,కే సత్యనారాయణ, జెకుల ప్రభాకర్, చెంచు రాజిరెడ్డి,దేశగాని సతీష్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, లాలు, సోమ్లా, సేవియా, కనకయ్య, వెంకన్న, యాకుబ్, కిషన్ నాయిక్, మాజీ సర్పంచ్ లు పుస్కూరి శోభ సంపత్ రావు, సునీత-రమేష్, సోమని, రమాదేవి-సోమని, మహేష్, రాజ్ కుమార్,గ్రామపార్టీ ముఖ్య నాయకులు యూత్ సోషల్ మీడియా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో ప్రతిపక్షాలకు చుక్కలు చూపెట్టాలి

- మన లక్ష్యం కేవలం విజయం కాదు ప్రజల్లో మరింత బలం చేకూర్చదం
- బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు సమన్వయంతో పనిచేయాలి
- ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర అక్టోబర్ 7 (సూర్య న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు పట్టపగలే చుక్కలు చూపెట్టాలని ముఖ్య నాయకులకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి పెద్దవంగర మండల ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం మాత్రమే కాదని, ప్రజల్లో మరింత బలాన్ని చేకూర్చడమే మన లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు సమన్వయంతో కష్టపడి పని చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఇంచార్జ్ విజయపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, జాటోత్ నెహ్రూ నాయక్, వివిధ గ్రామాల ముఖ్యనాయకుడు తదితరులు పాల్గొన్నారు.





# స్కూటీ చోరీ



దంతాలపల్లి,అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం కేంద్రానికి చెందిన ఎల్లు సంజీవ రెడ్డి తన స్కూటీ చోరీ గురైందని పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారి పక్కన ఉన్న తన వ్యవసాయ భూమి వద్దకు పనుల నిమిత్తం ఉదయం 11 గంటలకు యాక్టివా స్కూటీ పై వెళ్లి రోడ్డు పక్కన పెట్టి పొలంలోకి వెళ్లి వచ్చేసరికి స్కూటీ కనబడుట లేదని చోరికి గురైందని గ్రహించి స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు,గత నెల రోజుల కింద వాళ్ల ఇంటి పక్కన అబ్బాయి ద్విచక్ర వాహనం కూడా చోరికి గురైందని,సీసీ కెమెరాల్లో చూడగా స్కూటీని ఎత్తుకెళ్తున్న వ్యక్తి సీసీ పుటేజీ దృశ్యాలను చూపుతూ పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపాడు.

# చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- విశ్వ రత్న సమాజ నిర్మాణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెండేల బిక్షపతి**

ఆత్మకూరు అక్టోబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలో విశ్వరత్న సమాజ నిర్మాణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెండేల బిక్షపతి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్ గవాయ్ పై దాడి, రాజ్యాంగంపై దాడినే, దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు సి జె ఐ బి ఆర్ గవాయ్ పై మనువాధ ముసుగులో ఉన్న లాయర్ రాకేష్ కిషోర్ దాడి చేయడం మూమ్మాటికి భారత రాజ్యాంగం పై చేసిన దాడిగా పరిగణిం చాలని,మానవ మృగంపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. బిజెపి పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని,సాక్షాత్తు మన దేశ సుప్రీంకోర్టు న్యాయస్థానంలో మనువాధ గూండా అయిన రాకేష్ కిషోర్ దాడికి ప్రయత్నించడం యావత్ భారతదేశం మొత్తం సిగ్గుతో తలదిం చుకోవాలన్నారు.న్యాయవ్యవస్థలో సైతం కుల రక్కసి తాండవ మాడుతూ బుసలు కొడుతూ నాట్యం చేస్తుందని, కులరక్కసిని కూకిటి వేళ్ళతో పెకిలించి, ఈ మనువాధ వ్యవస్థకు ఘోరి కట్టాలన్నారు. కాషాయ్యికరణ పేరుతో మతోన్మాద శక్తులు అరచాకాలు చేస్తూ,మతాన్ని పెంపోం దిస్తుంది. మనువాధి రాకేష్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించా లన్నారు.పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని మను వాధుల చేర నుండి రక్షించుకోవాలన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



దంతాలపల్లి,అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస కార్యకర్తలు గ్రామ బిఆర్ఎస్ నాయకులు గుండగాని యాకయ్య, కుర్యావుల గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారిని సాదరంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుమ్మడవెల్లి మహేందర్ గుమ్మడవెల్లి శ్రీకాంత్ గుమ్మడవెల్లి మహేష్ గుమ్మడవెల్లి శ్రీకాంత్ గుమ్మడపల్లి చరణ్ గుమ్మడవెల్లి మనోజ్,ప్రవీణ్, విజయ్ నవీన్ మనోజ్ సురేష్ తదితరులు ఉన్నారు.








## జిల్లా అధ్యక్షులకి బయోడేటా ఫామ్ అందించిన తోట రమేష్,చందురాజు



నెల్లికుదురు అక్టోబర్ 7 మేజర్ న్యూస్(సూర్య): మండలం నుండి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తోట రమేష్ ముదిరాజ్ భారతీయ జనతా పార్టీ నుండి గత ఐదు సంవత్సరాలుగా కార్యకర్తగా బూత్ అధ్యక్షునిగా మండల మాజీ ఉపాధ్యక్షులుగా నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన తోట రమేష్ ముదిరాజ్,మండల కేంద్రానికి చెందినబిజెపి మండల అధ్యక్షుడు చందు రాజు కుమార్ వరుసగా మూడు పర్యాయాలు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా అయినటువంటి రాజ్ కుమార్ యాదవ్ ఇరువురు మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జడ్పీటీసీ టికెట్ కోసంజిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు కి బయోడేటా ఫామ్‌లను వేరువేరుగా అందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామచంద్రరావు,ధర్మారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు చీకటి మహేష్ గౌడ్ గూగులోతుమదన్లాల్, మండల ఉపాధ్యక్షులు కుక్కల ఐలయ్య,వంగాల రామచంద్రు, భూత్ అధ్యక్షుడు సట్ల సంతోష్, వేల్పుల సందీప్, రొయ్యల చంటి, తోట సురేష్,అశోక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధారవత్ రేఖ్యానాయక్ మృతి

**- పార్థివదేహానికి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారవత్ సురేష్ నాయక్**



కొడకండ్ల, అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలం చెరువు ముందు తండా గ్రామానికిచెందిన, ధరావత్ రేఖ నాయక్ ఆకాల మరణం చెందగా మంగళ వారం వెల్లి వారి, పార్థివ దేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించి, మనోధైర్యం కల్పించి నారు.ఈ కార్య క్రమంలో పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్. మండల ముఖ్య సీనియర్ నాయ కులు కీసర సునీల్ రెడ్డి , నెమరు గుమ్ముల వెంగళ రావు,కొడకండ్ల మాజీ ఎంపిటిసి యాకయ్య, కొడకండ్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసురం రవీందర్, భూక్య వీర్యా నాయక్,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీసర్పంచ్‌లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో ముమ్మరంగా
# కొనసాగుతున్న చేరికల పర్వం

## – ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిక



దేవరుప్పుల అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని లక్ష్మణ్ తాండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బానోతు సుజాత, బానోత్ శోభ, భీమిలి, బికోజి, తదితరులు మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత ఇవే మా ప్రధాన లక్ష్యాలని, ఈ నమ్మకం కారణంగానే ప్రజలు ఇతర పార్టీలను విడిచి కాంగ్రెస్ వైపు వస్తున్నారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండి పనిచేయాలని, ప్రతి గ్రామంలో పార్టీ బలాన్ని పెంచి, కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని, ప్రజల సేవే మా రాజకీయ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సజ్జన్ నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు నాయకులు బోనగిరి యాకస్వామి దౌపాటి నరసయ్య ప్రదీప్ నిఖిల్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## – ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి



దేవరుప్పుల అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు ఆకుకూరలు పండ్లు గర్భవతులు బాలింతలు పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని దాని వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులకు పిల్లల వయసు తగిన బరువు ఎత్తు పెరుగుదల చార్ట్ గురించి తెలియజేయడం జరిగింది. బాలింతలు గర్భిణీలు ఆకుకూరలు తాజా కూరగాయలు పాలు పండ్లు ఐరన్ కాల్షియం లభించే నువ్వులు పల్లీలు బెల్లం తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలని పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రేణుక శ్రీలత మంగ ఆయా గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు డ్రమ్స్ అందజేత



పాలకుర్తి అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలవిద్యార్థుల కొరకు 6000 రూపాయల విలువ గల మార్చ్ ఫాస్ట్ డ్రం, స్మాల్ డ్రం, కంజర , గజ్జెలు, 20 లెజిమ్స్ ను హనుమకొండ వాస్తవ్యులు కీ"శే" మంద రఘుపతి జ్ఞాపకార్థం వారి అల్లుడు కమటం శ్రీనివాస్ – శ్రీలత లు పాలకుర్తి మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ కి బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, ఎం శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, శ్రీలత,మంజుల గార్లు పాల్గొన్నారు. వారికి పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీలత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోతుల సమస్యను పరిష్కరించండి

## – కోతుల సమస్యను తీర్చిన వారికే మద్దతిద్దాం
## – ఎన్నికల లోపు కార్యాచరణ చేపట్టాలి
## – గ్రామ యువకుడు వీరగాని ఉమేష్



దంతాలపల్లి,అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నద్ధం అవుతున్న ఆశావాహులు కోతుల సమస్యను పరిష్కరించాలని గ్రామ యువకుడు వీరగాని ఉమేష్ మంగళవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కుమ్మరికుంట్ల గ్రామంలో కోతుల బెడద ఎక్కువైందని, కోతుల వల్ల మన గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలకు నష్టం, పిల్లల భద్రత, ఇంటి వద్ద గందరగోళం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో రాబోయే సర్పంచ్,ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈ సమస్యపై తగిన హామీ గ్రామస్థులకు ఇవ్వాలని,హామీని ఎన్నిక లోపు నెరవేర్చిన అభ్యర్థులకు గ్రామస్థులందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగు. అందరూ ఈ విషయాన్ని గమనించి, సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్న అభ్యర్థులను ఎన్నుకోవాలని,పార్టీలకు అతీతంగా అందరు గ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు.

# బోలెరో వాహనం ఆటో ఢీ

## – మహిళ మృతి
## – డ్రైవర్‌కు తీవ్ర గాయాలు ఆసుపత్రి తరలింపు







బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 7: మండలంలో జగత్రావుపేట నుండి బయ్యారం మండల కేంద్రానికి ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గట్టు ముసలమ్మ దేవాలయం పరిసర ప్రాంతంలో ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న బోలెరో ట్రాలీ,ఆటో ను ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న తాటిపాముల శ్రీమంతమ్మ,ఆటో డ్రైవర్ వీరన్నకు తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ వాహనంలో 108 సిబ్బంది ఇద్దరిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. చికిత్స సమయంలో తాటిపాముల శ్రీమంతమ్మ (58) మృతి చెందారు. భర్త బిక్షపతి కార్పెంటర్ పని చేస్తున్నట్లు సమాచారం. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం. మహిళ మరణ వార్త తెలుసుకున్న గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దీనిపై ఎస్సై తిరుపతి బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

# బేతంచెర్ల పాఠశాలలో కొమురం భీం వర్ధంతి





గూడూరు అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని జిపిఎస్ బేతంచర్ల పాఠశాలలో మంగళవారం రోజున కొమురం భీం వర్ధంతి ఎస్ ఆర్ శంకరన్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం జోడేఘాట్ సంకినపల్లి గ్రామంలో 1900 సంవత్సరంలో కొమరం భీమ్ జన్మించారని ఎస్ ఆర్ శంకరంన్ తమిళనాడులోని తంజావూర్ జిల్లా సిరిగలతూరు గ్రామంలో1934 అక్టోబర్ 22న జన్మించారని వారి గొప్పతనం గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రేగ సాంబయ్య సుంచ లక్ష్మయ్య అంగన్వాడి ఆయా కొట్టెం పూలమ్మ విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి
- ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీడీవో ఫణీంద్ర




శాయంపేట, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికలలో విధులను నిర్వహించే రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం మండలంలోని రైతు వేదిక భవనంలో స్థానిక ఎంపీడీవో ఫణీంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పాల్గొనే అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించి నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా జరిగేలా చూడడం మనందరి బాధ్యత అని అన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రతి అధికారి కర్తవ్యం గా భావించి, చట్టబద్ధతతో నిర్వహించాలని సూచించారు. శిక్షణ ద్వారా పాటించాల్సిన ఎన్నికలలో నిర్వహించాల్సిన బాధ్యతలను ఖచ్చితంగా పాటించడం వలన ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్నికలు జరిగేటప్పుడు పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా చూడడం ప్రతి అధికారి బాధ్యత అని తెలియజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడడానికి ప్రతి అధికారి కృషి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు కే రామన్న, నరేందర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టిన ఎంపీ, ఎమ్మెల్యే



కాజీపేట అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య ) ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం, బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం కాజీపేట చౌరస్తాలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య హాజరయ్యారు. ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమం చేపడుతున్న కాంగ్రెస్ అధిష్టానం అని తెలియజేశారు. ఓటు చోరీ పై బూత్ స్థాయి, డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించారని, శాసన సభ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బిజెపి ప్రభుత్వం ఈసీ తో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు. గడిచిన చాలా కాలంగా రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేస్తూ, మతపరమైన రాజకీయాలకు పాల్పడుతు, ఆర్థిక సంక్షోభంలో దేశం ఉన్నప్పటికీ వారికి అధికార బదలాయింపు ఉంటుందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం, ఈసీ సరైన సమాధానం చెప్పలేదు అని మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మోసం చేస్తున్న బీజేపీ తీరును ప్రజలు ఖండిస్తున్నారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షిక వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలి. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలి. కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోంది నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, నేషనల్ కో ఆర్డినేటర్ పులి అనిల్ , మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రాజాలి, సీనియర్ నాయకులు బి రాము, మంత్రి బొంద్యాలు, బంక సరళ, సమత, దువ్వ రేవతి రాజులు, మాజీ కార్పొరేటర్లు చుంచు అశోక్, గుంటి కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కొమరం భీమ్ ఆశయాలను సాధిస్తాం

– రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ రావు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 7: ఆదివాసీల యొక్క ఆరాధ్య దైవం కొమరం భీమ్ యొక్క వర్ధంతి సందర్భంగా గురువారం మండలం కేంద్రంలోని రామాలయం సెంటర్ నందుగల కొమరం భీమ్ విగ్రహానికి, కొత్తపేటలోని కొమరం భీం విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం నైజం సర్కారుతో విరోచితంగా పోరాడి అమరుడైన, ఆదివాసీల ఆరాధ్యదైవం అమరజీవి కొమరం భీం వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో నేటి యువత హక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల జేఏసీ చైర్మన్ వర్ప ప్రకాష్,వైస్ చైర్మన్ అలెం కృష్ణ,కమిటీ సభ్యులు మెస్సు రాజశేఖర్, కోటెం పుల్లయ్య,వట్టం శ్రీను,బొల్లి మాల్సూర్, వర్ప లక్ష్మయ్య,ఊకె రామ్మూర్తి, అలెం హరీష్,గొగ్గల రామకృష్ణ, ఇర్ప రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు శుభ పరిణామం

– కాంగ్రెస్ నాయకులు పగడాల శ్రీనివాస్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 7: 42 శాతం బిసి రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో ఇప్పటికే ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్,ఒక జీవో ఇచ్చి బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందన్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు బిసి రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.నేడు హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని శ్రీనివాస్ ఆశ భావం వ్యక్తం చేశారు. బిసి లకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలుకు అన్ని వర్గాల వారు ప్రభుత్వానికి సహకరించాలని వారు కోరారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థలలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

## మొదలైన వైన్ షాపుల దరఖాస్తుల స్వీకరణ

– ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి



గూడూరు అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూర్ పరిధిలో వైన్ షాపుల దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి అన్నారు మంగళవారం రోజున గూడూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ బిక్షపతి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 2025- 2027 పాలసీ లో 12 మద్యం షాపులు ఉన్నాయని వీటిలో గూడూరు, కొత్తగూడ, గంగారం లలో 6 వైన్ షాపులు ఏజెన్సీ షాపులు కాగా కేసముద్రము, ఇనుగుర్తి, గుండెంగ గ్రామాల్లో 6 వైన్ షాపులు ఉన్నాయని, ఈ ఆరింటిలో కేసముద్రంలో ఒక షాపు జనరల్ ఎస్టీ సామాజిక వర్గంకు, ఒక షాపు ఎస్సీ సామాజిక వర్గం కు రిజర్వ్ కాగా ఇనుగుర్తి లోని వైన్ షాపు ఎస్సీ సామాజిక వర్గంకు రిజర్వు కాగా మిగతా మూడు షాపులు జనరల్ కేటగిరీకి చెంది ఉన్నాయని ఈ షాపులకు గాను 26.9.2025 న గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాగా మహబూబాబాద్ ఐ డి ఓ సి కాంప్లెక్స్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కాగా మంగళవారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గెజిట్ నెంబర్ .48 షాపుకు మద్దిచంద్రకళ నిజాంపేట్ అప్లికేషన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

# ఖోఖో శిక్షణ శిబిరం ప్రారంభం

- బాలికల శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి: జెండర్ స్పెషలిస్ట్ హర్షిత.
- విద్యార్థులు శిక్షణ సద్వినియోగం చేసుకొని జాతీయ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి: హెచ్ఎం జయ



చెన్నారావుపేట అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ అధ్యక్షతన జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని, విద్యాశాఖ అధికారి, యువజన క్రీడా అధికారి ఆధ్వర్యంలో బాలికలకు మూడు నెలల క్రీడా శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలికల శారీరక, మానసిక అభివృద్ధి కోసం ఖోఖో క్రీడా శిక్షణ కార్యక్రమం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభమైంది. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ హర్షిత, క్రీడల ఇంచార్జ్ వీరగొని స్వప్న శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూబాలికలకు చదువుతోపాటు క్రీడలలో ఉన్న ఆసక్తి కూడా వెలికి తీయడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్మని, ఈ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లాలోని 20 పాఠశాలలలో నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థినుల ఆసక్తులను బట్టి వాలీబాల్, కోకో, కబడ్డీ లాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ మూడు నెలల తర్వాత జిల్లాస్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని హర్షిత తెలిపారు. బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చదువుతోపాటు ఆటలలో కూడా ముందుండాలని హర్షిత తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ ప్రతి అమ్మాయి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల ద్వారా మానసిక వికాసం శారీర వికాసం పెంపొందుతుందని, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ రాష్ట్ర స్థాయిలో అనేక పథకాలు క్రీడా పోటీల్లో సాధించారని తెలిపారు. ఖోఖో పోటీల్లో అత్యుత్తమ శిక్షణను పొంది రాష్ట్ర జాతీయ స్థాయికి విద్యార్థులు ఎంపిక కావాలని జయ సూచించారు. క్రీడల ఇంచార్జ్ వీరగోని స్వప్న మాట్లాడుతూ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడలలో ఉత్తమ ప్రతిభనుచూపుతున్నారని, మూడు నెలలు ఇచ్చే శిక్షణ ద్వారా పూర్తిగా తర్ఫీదు పొందాలని, రాష్ట్ర జాతీయ స్థాయిలో మెరుగైన ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. శిక్షణ అనంతరం ప్రతిభ కనబరిచిన బాలికలకు సర్టిఫికెట్లు, బహుమతులు, మరియు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత , శశిధర్,సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి,ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్,బి.రమాదేవి, హంస రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.



# వ్యాయామ విద్యలో బానోత్ రమేష్‌కు పీహెచ్‌డీ పట్టా



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 7: బయ్యారం మండలానికి చెందిన బానోత్ రమేష్ అన్నామలై యూనివర్సిటీ చిదంబరం (తమిళనాడు) నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పీహెచ్.డీ. పట్టా పొందారు. ఆయన పరిశోధన శీర్షిక:హైదరాబాద్ రాష్ట్ర స్థాయి పురుష అథ్లెట్లలో వెయిట్ ట్రైనింగ్ తీవ్రతలు, ఫ్రీక్వెన్సీల ప్రభావం ఎంపిక చేసిన మోటార్ ఫిట్నెస్ శారీరక శాస్త్రీయ వేరియబుల్స్‌పై అధ్యయనం గురించి పరిశోధన చేశారు.రాష్ట్ర స్థాయి అథ్లెట్లపై వెయిట్ ట్రైనింగ్ ప్రభావాన్ని విశ్లేషించిన ఈ పరిశోధన విశేష ప్రశంసలు అందుకుంది.పరిశోధనలో డా.ఏ.అంబానందన్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, అన్నామలై యూనివర్సిటీ) గైడ్‌గా మార్గదర్శకత్వం వహించారు. ప్రొఫెసర్ డా. కె. శివకుమార్ (విభాగాధిపతి, ఫిజికల్ ఎడ్యుకేషన్) ప్రోత్సాహం అందించారు. తమిళనాడు స్పోర్ట్స్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ డా. ఎస్. మనికండన్ బాహ్య పరీక్షకుడిగా విలువైన సూచనలు అందించారు.అలాగే, ప్రొఫెసర్ డా. వైజ్‌బ్లెస్డ్ సింగ్ ప్రోత్సాహం, మార్గదర్శకత అందించారు.ప్రస్తుతం రమేష్ గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రమేష్ తన విజయానికి కుటుంబ సభ్యులు, స్నేహితుల మద్దతు ఆశీస్సులే కారణమని పేర్కొన్నారు.ఈ విజయంతో బయ్యారం గర్వపడుతోందని గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్





దేవరుప్పుల అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలమేరకు మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకై కడవెండిలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథి మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ పాల్గొని ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని ప్రజలు తగిన బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రతి ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ కార్డులను పంపిణీ చేయాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం దిశగా అందరు పని చేయాలి సూచించారు. దేవరుప్పుల మండల పరిషత్ జిల్లా పరిషత్ గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. మోసపూరిత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక మొత్తం విఫలం అయిందని తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకి తీసుకెళ్లి వారికీ నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జ్ బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ మండల అధికార ప్రతినిధి సుడిగెల హన్మంతు మాజీ సర్పంచ్ రాజన్న నాయక్ నాయకులు దుబ్బాక రత్నాకర్ రెడ్డి నక్క రమేష్ జేరిపోతుల సాయిలు సులుగూరి మహేష్ కాశబోయిన నగేష్ కాశబోయిన మల్లేష్ భాషిపాక అంజయ్య కత్తుల సుధాకర్ ఉడుత రాజకుమార్ బాలు రవి గ్రామ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సిపిఐ పోటీ

- ప్రజా సమస్యలపై గలమెత్తె సీపీఐ అభ్యర్థులను గెలిపించండి
- సిపిఐ పార్టీతో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యాయి
- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి

కమలాపూర్ అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : పాలకులు అణగారిన వర్గాల ప్రజల పై చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ ప్రజల పక్షాన నిలిచే భారత కమ్యూనిస్టు పార్టీ తరపున ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి కోరారు. సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలో మండల కార్యదర్శి నకిర్త ఓదెలు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను అన్నిచోట్ల నిలబెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం 100 సంవత్సరాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. గతంలో కమలాపూర్ మండల కేంద్రంగా అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని కోరుతూ పేద ప్రజల తో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించామని అన్నారు. పాలకులు ఎవరైనా పేద ప్రజలకు అన్యాయం జరిగినచోట భారత కమ్యూనిస్టు పార్టీ అండగా నిలుస్తుందని వారి పక్షాన గలమెత్తుతుందని పేర్కొన్నారు. సిపిఐ తో స్నేహపూర్వకంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, ఎల్కతుర్తి మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ సీనియర్ నాయకులు కర్రే లక్ష్మణ్, ధర్మల రామ్మూర్తి, కొలుగూరి బాలరాజు, నిమ్మల మనోహర్,బొజ్జంలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.



# నిజమైన అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



## - మండల బీజేపీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ

శాయంపేట,అక్టోబర్ 7,మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజల ఓట్లను దోచుకోవడం కోసమే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు "డోకా కార్డ్" "బాకీ కార్డ్" పేరుతో రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు . మంగళవారం మండల కేంద్రంలో ని బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యలను పక్కనబెట్టి,తప్పుడు హామీలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తోందని అన్నారు.గతంలో ఇచ్చిన రుణమాఫీ, గృహనిర్మాణం, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ఉద్యోగాల వంటి వాగ్దానాల్లో ఒక్కటీ అమలు చేయకుండా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక మాయమాటలతో ప్రజలను వంచిస్తున్నారని ప్రజలను వంచిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు "డోకా కార్డ్" పేరుతో మరోసారి ప్రజల మనసులను గెలుచుకోవడానికి కొత్త నాటకం మొదలుపెట్టిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి అంటే కేవలం ఓట్లు పొంది ప్రలోభాలకు గురి చేయడం మాత్రమే అని వ్యాఖ్యానించారు.కేంద్రం ఇచ్చిన నిధులను కూడా సరైన విధంగా వినియోగించకపోవడం వల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల సమస్యలు కాదు,కుర్చీ రాజకీయాలే ముఖ్యమని, ప్రజల సమస్యలను పక్కన పెట్టి రాజకీయం చేయడమే కాంగ్రెస్ నాయకులకు తెలిసిన రాజకీయమని నరహరిశెట్టి రామకృష్ణ ఏద్దేవా చేశారు . అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ప్రజల అభివృద్ధి కన్నా కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.ఇప్పుడు "బాకీ కార్డ్" పేరుతో మరోసారి ప్రజల నమ్మకాన్ని దోచుకోవాలని చూస్తోందని అన్నారు. రైతు,విద్యార్థి, నిరుద్యోగి, కూలి ప్రతి వర్గం మోసపోయిందని, బీఆర్ఎస్ పాలన ప్రజల చీత్కారానికి దారి తీసిందని తెలిపారు. నిధుల పంపకంలో అవినీతి, ప్రాజెక్టులలో జాప్యం, స్థానిక అభివృద్ధిలో నిర్లక్ష్యం ఇవన్నీ బీఆర్ఎస్ వైఫల్యాలే అని విమర్శించారు.ప్రజల కష్టాలపై రాజకీయ లాభం పొందాలనే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం తప్ప ప్రజా సేవా దృక్పథం ఆపార్టీ కి లేదని అన్నారు.బీఆర్ఎస్ పాలన అంటే అవినీతి, అసమానత, ఆడంబరమే తప్ప ప్రజల బాగోగులు పట్టమని వ్యాఖ్యానించారు.భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల మేలు కోసం నిరంతర కృషిచేస్తుందని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (పి ఎం ఏ వై),పేదలకు గృహ సౌకర్యం కల్పించడానికి లక్షలాది ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని,ఉజ్వల యోజన, గ్యాస్ సబ్సిడీ ద్వారా గ్రామీణ మహిళల ఆరోగ్య భద్రత,పీఎం కిసాన్, సమ్మాన్ నిధి,ప్రతి రైతుకు సంవత్సరానికి 6,000 రూపాయలు నేరుగా అందించడం జరుగుతుందని ఆయుష్మాన్ భారత్ పేదలకు 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలను అందిస్తుందని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతి గ్రామం పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ డిజిటల్ ఇండియా,మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా యువతకు ఉపాధి అవకాశాల పెంపు, దేశీయఉత్పత్తి అభివృద్ధికేంద్ర పథకాలు ప్రతి గ్రామానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.తాగునీరు, రహదారులు, పాఠశాల అభివృద్ధి వంటి స్థానిక సమస్యలను గుర్తించి అధికారులకు నివేదికలు సమర్పిస్తున్నారని, యువతకు నైపుణ్య శిక్షణ, మహిళలకు ఆర్థిక సాధికారత కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు పరిష్కరించేందుకు "జనసంపర్క అభియాన్" కార్యక్రమం కొనసాగుతోందని అన్నారు. "డోకా కార్డ్ %-% బాకీ కార్డ్ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అవినీతిని నిరూపిస్తోందని,ప్రజలకు నమ్మకం, అభివృద్ధి, భద్రత కల్పించగల శక్తి ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేఅని,బీజేపీ మాటలకే కాకుండా, పనుల ద్వారా ప్రజల విశ్వాసం గెలుచుకుంటోందని అన్నారు. ప్రజల మోసపూరిత కార్డుల రాజకీయాలకు తావు ఇవ్వకుండా, అభివృద్ధి కోసం కృషి చేసే భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆచరణ సాధ్యం కానీ హామీలతో మోసం చేయడమే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తెలుసని, నిజాయితీతో కూడిన పరిపాలనను అందించే బిజెపి పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నుకోవాలని, బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుపతి, మామిడి విజయ్, జిల్లా సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, వనం దేవరాజ్, గడ్డం రమేష్,ఉప్పు రాజు, మోత్కూరి సత్యనారాయణ, యువమోర్చా జిల్లా నాయకులు లడే శివ, కొత్తపెల్లి శ్రీకాంత్, బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత 18 లీటర్ల నాటు సారా స్వాధీనం



శాయంపేట, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని సూర్య నాయక్ తండాలో నిషేధిత నాటు సారా ( గుడుంబా) అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారంతో ఎస్సై జక్కుల పరమేశ్వర్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించగా సూర్య నాయక్ తండాలోని బానోతు వసంత ఇంటి వద్ద కు చేరుకొని తనిఖీ చేయగా భానోతు వసంత గుడుంబా అమ్ముతూ కనిపించింది. వెంటనే సాక్షుల సమక్షంలో పంచనామా నిర్వహించి 18 లీటర్ల నాటు సారా ( గుడుంబా) ను స్వాధీనం చేసుకొని వసంతను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ మాట్లాడుతూ గ్రామాలలో గుడుంబా అమ్మిన, తయారుచేసిన కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలకు తయారీదారులను హెచ్చరించారు. ఈ దాడులలో ఎఎస్సై కుమారస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తోట సుధాకర్ కు సిపిఐ జిల్లా నాయకుల పరామర్శ



నడికూడ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ మాతృమూర్తి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా మంగళవారం ఆయన స్వగ్రామం అయిన హనుమకొండ జిల్లా నడికూడ మండలం చౌటు పర్తి గ్రామంలో సిపిఐ హనుమకొండ జిల్లా నాయకులు వెంకటమ్మ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ సుధాకర్ మాతృమూర్తి తోట వెంకటమ్మ మృతి బాధాకరమని అన్నారు. వారి కుమారులు, కుటుంబ సభ్యులకు సిపిఐ తరుపున ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియ జేస్తున్నామని అన్నారు. తోట సుధాకర్ ను, వారి సోదరులను పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎన్ ఎ స్టాలిన్, ఉట్కూరి రాములు, కర్రే లక్ష్మణ్, బత్తిని సదానందం, గుంటి రాజేందర్, నిమ్మల మనోహర్ ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల బకాయిలు చెల్లించాలి


### - కలెక్టర్ ఆఫీస్ ముందు బీజేపీ నాయకుల ధర్నా




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 07: బెస్ట్ అవలేబుల్ స్కూల్స్ స్కీం ద్వారా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కోట్లాది రూపాయలు రాష్ట్రమంతటా బకాయి రావాల్సి ఉన్నాయి మూడేళ్లుగా నిధులు రాకపోవడంతో జనగామ లోని శ్రీ అరబిందో హైస్కూల్ యాజమాన్యం విద్యార్థుల పేరెంట్స్ పై ఒత్తిడి తేవడం జరిగింది. అందుకుగాను కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా మరియు కలెక్టర్ గారికి మెమొరండం ఇవ్వడం జరిగింది ఇందులో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు బింగి రమేష్ , నరసింహ , పరశురాములు యుగంధర్ , వేణు భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఇసుక లారీలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలి

### - ఎస్ఐకి రమణక్కపేట గ్రామస్థుల వినతి



మంగపేట, అక్టోబర్ 7, సూర్య (మేజర్ న్యూస్):తమ గ్రామంలో ఇసుక లారీలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని మంగళవారం రమణక్కపేట గ్రామస్థులు స్థానిక ఎస్ ఐ టివి ఆర్ సూరికి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని చుంచుపల్లి ఇసుక క్వారీకి వచ్చే లారీలను తమ గ్రామంలోని ప్రధాన రహదారిపై నిలపడం వల్ల పాఠశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారికి సైతం ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి ఇసుక లారీలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్టు తెలిపారు.

## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన పాడి రాజిరెడ్డి



భీమదేవరపల్లి, అక్టోబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవత్సరాలుగా హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పాడి రాజిరెడ్డి మంగళవారం నాడు ఏఎస్ఐ గా పదోన్నతి పొందాడు. రాజిరెడ్డి సేవలను గుర్తించిన పోలీస్ శాఖ ఆయనకు ఏఎస్ఐ గా పదోన్నతిని కల్పించింది. ఈ మేరకు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ రాజు, రాజిరెడ్డిని అభినందించారు.

# ఎన్నికల్లో నిలిచేందుకు ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల ఆసక్తి

- రిజర్వేషన్లు అనుకూలించిన వారు అధికార ప్రతిపక్ష పార్టీల నుండి బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు
- దాంతో పోటీ చేసే అభ్యర్థుల మధ్య అంతర్ మదనం
- ఎన్నికల పై ఆసక్తి కనపరచని సామాన్య జనం



నడి కూడ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : అధికారులు ప్రకటించిన స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు మూలంగా గ్రామాలలో గందరగోల పరిస్థితులు కనిపిస్తున్నాయి. నడి కూడ జెడ్పిటిసి జనరల్ కావడం హనుమకొండ జెడ్పి చైర్మన్ ఎస్సి కి కేటాయించడంతో మండలంలోని అగ్ర నేతలు కంగుతిన్నారు. తనకు అనుకూలమైన నాయకులను నడికుడ మండలం నుండి జెడ్పిటిసిగా బరిలోకికి దించి అనంతరం జడ్పీ చైర్మన్ చేయాలని కొందరు అగ్ర నేతలు ఆశపడగా రిజర్వేషన్లు అను కూలించకపోవడంతో ఆందోళన చెంది తమకు అనుకూలంగా ఉన్న నేతలను బరిలో నిలపాలని భావిస్తున్నట్టు రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. నడి కూడ జెడ్పిటిసి తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సర్పంచ్ ఎంపీటీసీలుగా పోటీ చేసేందుకు కొందరు నాయకులు ఆసక్తి కనబ రుస్తుండగా సామాన్య జనాలు ద్వితీయ శ్రేణి నేతలు రిజర్వేషన్లు అనుకూలించక కొందరు మరికొందరు బరిలో నిలిచేందుకు అనుకూలమైన పరిస్థితులు లేవని లక్షలు ఖర్చుచేసి ఓడిపోతే తమ భవిష్యత్తు అంధకారంగా మారుతుందని దాంతో తమ కుటుంబాలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఇప్పటివరకు గ్రామాలలో క్రియాశీలకంగా పని చేసిన రాజకీయ నేతలు కొందరు స్తబ్దతగా ఉండడం రాజకీయ పరిశీలకులను సైతం కలవరపెడుతుంది. గత కొన్ని సంవత్సరాల నుండి పలువురు రాజకీయ నాయకులు అధికార కాంగ్రెస్ టీఆర్ఎస్ బిజెపి పార్టీలలో ద్వితీయ శ్రేణి నేతలుగా పనిచేస్తూ పార్టీ ఇచ్చిన కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు. ముందుండి పనిచేసిన నేతలు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలవాలని అందుకు ప్రయత్నాలు చేస్తుండగా ఇప్పటివరకు గతంలో ప్రజాప్రతినిధిగా గెలుపొంది ఆర్థిక స్తోమతలు ఉన్న నేతల సైతం పోటీ చేసేందుకు ఆసక్తి కనబడుస్తుండడంతో వివిధ పార్టీలలో పనిచేసిన నాయకులు కు టికెట్ లభించే అవకాశాలు లేవని పార్టీలు ఏవైనా పరపతి ఉన్న ప్రాధాన్యత కల్పించడంతో ద్వితీయ శ్రేణి క్యాడర్ ఆందోళన చెందుతున్నారు. తమకు టికెట్లు కేటాయించాలని ఒత్తిడి తీసుకొని వచ్చే ప్రయత్నాలు చేయడం ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న వారు వ్యాపార రంగంలో ఆర్థికంగా బలమైన వారు రియల్ ఎస్టేట్ కు సంబంధించిన వారు తమ భార్యలను తమకు దగ్గరే వారిని బరిలోకి దించుతామని అందుకు సహకరించాలని కొందరు గ్రామాల్లో ఉండే ద్వితీయ శ్రేణి నాయకులకు మచ్చిక చేసుకునే ప్రయత్నంలో ఉండడం కొందరు రాజకీయ నేతలను ప్రభావితం చేసి అగ్రనేతల వద్దకు తీసుకొని వెళ్లి తా మకు స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ కేటాయించాలని అందుకు అవసరమైన ఆర్థిక నిధులు తాము ఖర్చు చేసేందుకు ముందుకు వస్తామని పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసిన సమన్వయ కమిటీకి అగ్రనేతల దృష్టికి తీసుకొని వెళ్లడం వారు సైతం గెలుపు గుర్రాలకు టికెట్ ఇస్తామని ప్రకటించడం ఇప్పటివరకు పార్టీలలో వివిధ పదవులలో పనిచేసిన నేతలకు మింగుడు పడడం లేదు. అయితే సామాన్య రైతులు వివిధ వర్గాలు యూరియా బస్తాలు దొరకక పంటలు ఎండిపోవడం పంటలు నష్టపోయి పనులు లేక వ్యవసాయ కూలీలు పస్తులు ఉండడం చిన్న సన్నకారు రైతులు తాము పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చే మార్గం లేదని ప్రభుత్వం ఆర్థికంగా నష్టపరిహారం అందించడం లేదని అధికార ప్రతిపక్ష నేతలు తమను పట్టించుకోవడంలేదని ఆగ్రహంతో ఉన్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం ప్రజలకు ఉపయోగపడతాడని తమ సమస్యలు పరిష్కరించేందుకు పాటుపడతాడని భావించినటువంటి వ్యక్తికులకు రిజర్వేషన్లు మూలంగా పోటీకి అవకాశం లేకపోవడంతో పట్టించుకోవడంలేదని సమాచారం. ఒకవైపు అధికార ప్రతిపక్ష పార్టీలలో గ్రూపులో ఉండడం పోటీ పడడం టికెట్ రానివారు వెన్నుపోటు పొడుస్తారని భయం అభ్యర్థుల లోఉన్నట్టు సమాచారం. పరపతి ఆర్థిక బలం ఉన్న వారు ఇప్పటివరకు గ్రామంలో నివసించకుండా వారి ఉద్యోగాలు వ్యాపారాలు నిర్వహిస్తుండడం వారి కుటుంబ సభ్యులను స్థానిక సంస్థల్లో నిలిపి డబ్బులు ఖర్చు చేసే ఐన సాధించాలని చేసే ప్రయత్నంలో ద్వితీయ శ్రేణి నేతలు ఆందోళన చెందుతున్నారు. అగ్ర నేతలు కార్యకర్తలకు అందుబాటులో ఉంటామని కంటికి రెప్పలా కాపాడుకుంటామని చేస్తున్న ప్రకటనలు టికెట్ల సమయానికి వచ్చేసరికి అమలు నోచుకుంటాయో లేక డబ్బులు ఉన్నవారికి టికెట్లు కేటాయిస్తారు అని ఆందోళన ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు జరుగుతాయో జరిగాయని ఆందోళనలో ఉన్న సమయంలో పోటీ చేయాలని భావిస్తున్న వారు పట్టించుకోకపోవడం పలువుడ్ని విస్మయపరుస్తుంది

## వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ

కాజీపేట అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని మడికొండలో మహాకవి వాల్మీకి మహర్షి జయంతి – స్వర్ణోత్సవ వేడుకలకు వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ఎంపీ డా. కడియం కావ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి మన సంస్కృతి, సాహిత్యానికి అజరామరమైన మార్గదర్శి అన్నారు. ఆయన రచించిన రామాయణం భారతీయ జీవన విధానానికి, నైతికతకు ప్రతిబింబం. సమాజంలో ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి చూపిన సద్గుణాలను ఆచరించాలి అని తెలిపారు. మన సమాజ అభివృద్ధి, సాంస్కృతిక విలువల పరిరక్షణలో వాల్మీకి మహర్షి ఉపదేశాలు యుగయుగాలకూ మార్గదర్శకం అని పేర్కొన్నారు. అలాంటి మహర్షి జయంతి స్వర్ణోత్సవం మనందరికీ గర్వకారణం అన్నారు. వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వాల్మీకి సంఘ ప్రతినిధులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.






## తలనొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

దేవరుప్పుల అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): తలనొప్పి బాధ భరించలేక ఓ యువతి పాయిజన్ సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన రాజోజు నరసింహాచారి కూతురు రాజోజు సాహితి (28) తలనొప్పి కారణంగా ఇంట్లో ఏ పని చేయకుండా ఉండడంతో తల్లి లక్ష్మి ఎందుకు పడుకుంటున్నావు ఏదైనా పని చేయొచ్చు కదా అని కోపం చేయడంతో సాహితీ మనస్థాపానికి గురై అక్టోబర్ 4వ తేదీన సాయంత్రం 6:30 గంటలకు పాయిజన్ తీసుకొని కిందపడి ఉండగా వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హన్మకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ చేయగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 1:00 గంటకు మరణించిందని ఆమె మరణం పట్ల ఎలాంటి అనుమానం లేదని మృతురాలు తండ్రి రాజోజు నరసింహాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దబ్బెట్టి వీరమ్మ దశదిన కర్మలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



దేవరుప్పుల అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని చిన్నమడుర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు తల్లి యువజన నాయకులు వంగ అర్జున్ అమ్మమ్మ దబ్బెట్టి వీరమ్మ (70) దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చింత రవి వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ జోగు సోమనర్సయ్య సుడిగేల హనుమంతు బానోతు రాజన్న నాయక్ కారుపోతుల గిరి చింత పరుశరాములు శీల తిరుమలేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ఖండించిన స్వేరో జిల్లా అధ్యక్షుడు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 07): సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి డాక్టర్ గవాయి పై లాయర్ రాకేష్ కిషోర్ బూటు విసిరిన ఘటనను జనగామ జిల్లా స్వేరో అధ్యక్షుడు ప్యాట రాజు తీవ్రంగా ఖండించారు.జనగామలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన, "ఇది చీఫ్ జస్టిస్ గవాయి పైన జరిగిన దాడి మాత్రమే కాదు ఇది ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన జరిగిన దాడి" అని పేర్కొన్నారు. సనాతన ధర్మం అంటూ కొన్ని సంఘాలు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నాయి. సనాతన ధర్మం అంటే రాజ్యాంగాన్ని, న్యాయ వ్యవస్థను కించపరచడమేనా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సిహెచ్ రాజమౌళి, అంబేద్కర్ యువజన సంఘం యాదాద్రి జోన్ కోఆర్డినేటర్ జరిపోతుల ఉపేందర్, జస్టిస్ మూమెంట్ కోఆర్డినేటర్ కన్నారపు పరుశరాములు ,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్,, అడ్వకేట్ సాదిక్ అలీ, అడ్వకేట్ వాంకుడోతు అనిత,బోట్ల నర్సింగరావు, జేరిపోతుల కుమార్, అభిషేక్, యాసారపు కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పై జరిగిన దాడిని బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

- నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సెక్యులర్ ప్రజాస్వామ్య రక్షణ కోసం బిఎస్పీ పిలుపు
- జెరిపోతుల మల్లయ్య. బిఎస్పీ జిల్లా ఇంచార్జ్
- మడిపడిగ చంద్రశేఖర్ బిఎస్పీ జిల్లా అధ్యక్షులు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 07): బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా ఈసి మెంబెర్ తాంద్ర లావణ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై న్యాయవాది రాకేశ్ కిశోర్ దాడి చేయడాన్ని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని,ఈ దాడిని న్యాయవ్యవస్థపై,రాజ్యాంగంపై జరిగిన దాడిగా,న్యాయస్థానం పవిత్రతను,గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నమే ఈ దాడి అన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు మడిపడిగ చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై కఠినమైన చర్యలు తీసుకోని, ఉరిశిక్ష విధించాలని బీఎస్పీ డిమాండ్ చేస్తోందని అన్నారు.భారత రాజ్యాంగానికి,ప్రజాస్వామ్య వ్యవస్థకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) రక్షకులని,వారిపై జరిగిన దాడిని యావత్ దేశం ఖండించాలని ఆయన పేర్కొన్నారు.దాడి చేసిన న్యాయవాది 'సనాతన్ కా అప్‌మాన్ నహీ సహేంగే' (సనాతన ధర్మాన్ని అవమానించడాన్ని సహించబోము) అని నినాదాలు చేయడంపై బీఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేసింది.మత భావాలను రాజకీయం చేస్తూ, హింసకు ప్రేరేపించడం సనాతన ధర్మానికే కళంకం.ఇటువంటి దుర్మార్గపు చర్యలను తీవ్రంగా నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు.లౌకిక,సమతా,సౌభ్రాతృత్వ విలువలతో కూడిన భారత ప్రజాస్వామ్యాన్ని కూల్చివేయాలని చూస్తున్న మతోన్మాద శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,వారిని సమాజం నుంచి పూర్తిగా తరిమికొట్టేందుకు బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.?ఈ దాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని, రాజ్యాంగం కల్పించిన లౌకిక విలువలను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు చిలుముల అర్జున్, తాంద్ర సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ, ఎంపీటీసి, సర్పంచ్ ఆశావహుల పేర్లు నమోదు



లింగాలఘనపురం అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపురం మండలంలోని అన్ని గ్రామల నుంచి ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, మరియు స్థానిక సంస్థల అభ్యర్థుల ఎంపిక కోసం నూతనంగా నియమించబడిన కమిటీ ఇంచార్జ్ లు, లింగాలఘనపురంలోని గ్రామాలు లింగాలగణపురం, బండ్లగూడెం, గుమ్మడవెల్లిజీడికల్, రామ చంద్రగూడెం, సిరిపురం,కళ్లెం,మాణిక్యపురం, ఏనబావి, మందోనిగూడెం, చిక్కులోనిగూడెం, నాగారం, పర్యటించి జడ్పీటీసీ,ఎంపిటిసి,మరియు సర్పంచ్, అభ్యర్థుల ఆశావాహుల యొక్క పేర్లు తీసుకోవడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## శ్రీ రాజరాజేశ్వర స్వామికి రుద్రాభిషేకం



నల్లబెల్లి ,అక్టోబర్ 7 మేజర్ న్యూస్, సూర్య: నల్లబెల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యారణ్య స్వామి శిష్యులు సిద్దిపేట సిద్ధాంతి, జ్యోతిష్య రత్నాకర కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రాజ రాజేశ్వర స్వామికి 108 లీటర్ల ఆవుపాలతో ఏకాదశ మహా రుద్రాభిషేకం, సహస్ర మారేడు దళ అభిషేకం, పసుపు కుంకుమ, చందన మరియు పంచా అమృతాలతో అభిషేకాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తాటి పెల్లి రవీందర్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గందె. శ్రీనివాస్ గుప్త, ట్రస్ట్ కమిటీ ఉపాధ్యక్షులు పురాం. బద్రీనాథ్, కోశాధికారి మార్త మార్కండేయ, గంగిశెట్టి శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, సట్ల శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీనివాస్ ,పురం సతీష్, నర్సంపేట ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉదయ సింగ్, మాజీ మండల ఉపాధ్యక్షురాలు గందె శ్రీలత ,మాజీ ఎంపీటీసి నానేబోయిన కోమల, అర్చకులు శ్రీనివాస్, పెందోట మురళీ మోహన చారి, మాజీ సర్పంచ్ గోనెల పద్మ, స్వప్న, మౌనిక, రజిత, హారిక మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అందరూ కూడా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# బాకీ కార్డులతో ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య



రేగొండ, అక్టోబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డులతో ప్రజలను మభ్యపెడుతున్నదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల వారీగా తిరిగి బాకీ కార్డుల ప్రచారం చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, కానీ బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు నష్టమే జరిగిందని, ఇప్పుడు ప్రజలు నిజాన్ని తెలుసుకుంటున్నారని నర్సయ్య పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ విజ్జన్ రావు, కోటంచ ఆలయ చైర్మన్ భిక్షపతి, పలువురు జిల్లా మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.